జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 07 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 91 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆగస్టు 3న నీట్

- నీట్- 2025 ఎంట్రన్స్ టెస్ట్ వాయిదా
- ఆగస్టు 3న నిర్వహించనున్న ఎన్‌బీఈ
- వాయిదాను అంగీకరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,జూన్6(ప్రజాజ్యోతి): నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్- 2025 పరీక్షను వాయిదా వేయాలన్న నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అభ్యర్థనకు

మిగతా1 2లో..

## శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా గణపతి రూపం

- ఖైరతాబాద్ మహాగణపతి ఎత్తు 69 అడుగుల
- నిర్జల ఏకాదశి పురస్కరించుకుని కర్రపూజ

హైదరాబాద్,జూన్6(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలకు ఈ ఏడాది శంకుస్థాపనగా కర్ర పూజ ఘనంగా

మిగతా 2లో..

# యాదగిరి గుట్టలో యూనివర్సిటీ

- తిరుమలలా యాదగిరి గుట్ట అభివృద్ధి
- గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు
- బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. అదో దెయ్యాల రాజ్యసమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్ హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- యాదగిరిగుట్ట పర్యటనలో సీఎం రేవంత్ విమర్శలు
- పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన



యాదగిరిగుట్ట,జూన్6(ప్రజాజ్యోతి): గంధమల్ల రిజర్వాయర్‌నును గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్‌కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో..



# ప్రోత్సాహం అవసరం

## ఉపాధి రంగంగా ఫుడ్ ప్రాసెసింగ్

### పటిష్టంగా వ్యవసాయ అనుబంధ రంగం

### ఉపాధి, ఉద్యోగాలకు ఇదే సరైన మార్గం


వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభ త కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలి.

న్యూఢిల్లీ,జూన్6(ప్రజాజ్యోతి): బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అవసరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని

మిగతా 2 లో..

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు
- చినాబ్ వంతెన కశ్మీర్ పురోగతికి ప్రతిబింబం
- కశ్మీర్‌లో అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు బుద్ధిచెప్పాం
- పర్యాటకాన్ని దెబ్బతీసి..పేదల పొట్టకొట్టాలని పాక్ పన్నాగం
- రైలువంతెన ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ వెల్లడి
- బ్రిటిషర్లు కూడా చేయలేని పనిని మోడీ చేసి చూపారన్న ఒమర్



శ్రీనగర్,జూన్6(ప్రజాజ్యోతి): ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్

మిగతా 2 లో..

## కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయటపెట్టాలి

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదు
- కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా..
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే



- కేబినేట్ ఆమోదం తరవాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటల వెల్లడి

హైదరాబాద్,జూన్ 6(ప్రజాజ్యోతి): కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ

మిగతా 2 లో..

## జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం

కెనడా ప్రధాని మార్క్ కార్నే మోడీకి ఫోన్

కలసి పనిచేద్దామని ఇరు దేశాల నిర్ణయం

న్యూఢిల్లీ,జూన్ 6(ప్రజాజ్యోతి): జీ7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ప్రధాని మోదీకి.. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఫోన్ చేసి సదస్సులో పాల్గొనాలని

మిగతా 12 లో..

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్

ఆమోదయోగ్యం కాదంటూ కేంద్రానికి లేఖలు

హైదరాబాద్,జూన్ 6(ప్రజాజ్యోతి): బనకచర్లతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

మిగతా 12 లో..

## ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా

# కళ్లు తెరవరా?

- బనకచర్లపై బీఆర్ఎస్ తరపున సుప్రీంలో కేసు వేస్తాం
- అబద్దాలతో కాలం గడుపుతున్న సీఎం, మంత్రులు
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా?
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్‌రావు



సిద్దిపేట,జూన్ 6(ప్రజాజ్యోతి): అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు- బీజేపీ ఎంపీలపై మాజీ

మిగతా 2 లో..

## ఆర్బీఐ సంచలన నిర్ణయం

- కీలక వడ్డీరేట్లు మరోమారు తగ్గింపు
- రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గింపు
- గృహ, వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీ, ఇఎంఐలు
- ఆర్‌బిఐ ప్రకటనతో స్టాక్ మార్కెట్లో భారీ ఊపు
- గరిష్ట లాభాలను అందుకున్న షేర్లు




ముంబై,జూన్6(ప్రజాజ్యోతి): ఆర్బీఐ సంచలన నిర్ణయం తీసుకుంది. వరుసగా మూడోసారి వడ్డీరేట్లను తగ్గించింది. రెపోరేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీనివల్ల రెపో రేటు 6 శాతం నుంచి 5.50 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ తీసుకున్న నిర్ణయంతో గృహ రుణాల వడ్డీరేట్లు 7.5 శాతం తగ్గనున్నాయి. అలాగే బ్యాంకు ఈఎంఐలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.దేశ ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.16 శాతంగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రెపోరేటు- మరో

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పర్యావరణహితంగా అభివృద్ధి సాగాలి !

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుకున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై నేతలంతా ఉపన్యాసాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అంతా హితవు చెప్పారు. అసలు ప్లాస్టిక్ కవర్ల ఉత్పత్తిపై నిషేధం విధించే ఆలోచన మాత్రం పాలకులు ఎక్కడా ప్రస్తావించడం లేదు. పర్యావరణ విధ్వంసానికి కారణమైన ప్లాస్టిక్‌ను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలి. అలాగే అందుకు ప్రత్యామ్నా యాలు ఆలోచించాలి. హోటళ్లు, ఇళ్లలో ఆకులతో తయారు చేసే కవరల్ను వాడాలి. అరిటాకులు, మోదుగు, బాదామ్ ఆకులను వినియోగించేలా చేయాలి. ప్రధానంగా పెళ్లిళ్లు, హోటళ్లలో ఈ తరహా ప్రయోగం రావాలి. ఇకపోతే పేరుకుపోతున్న ప్లాస్టిక్‌ను ఏరిపారేసే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. తిరుమలలో లడ్డూలను ప్లాస్టిక్ కవర్లలో ఇవ్వకుండా తాటాకు బుట్టలు, తుంగతో చేసిన లేదా జనుముతో చేసిన కవర్లన వాడాలి. ప్రయత్నం చేస్తే ఏదీ అసాధ్యం కాదు. మరోవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల నుంచి బయటపడాలి. నదులను శుభ్రం చేసి, అనుసంధానం దిశగా కార్యాచరణ సిద్దంచేయాలి. నదుల్లో ఎప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా చూడాలి. యమునా కాలుష్యంపై ఢిల్లీ ఎన్నికల ముందు రోజూ వార్తలే. ఇప్పుడా విషయమే మరచి పోయారు. పాలకులు ఓటుబ్యాంక్ పథకాలు పక్కన పెట్టి ఇలాంటి వాటిని కూడా ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం మనమంతా ఇప్పటినుంచే అడుగులు వేయాలి. వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ తగిన వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా పంఇంచిన పంటలకు ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ది చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయట పడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయంపై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గిపోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగగలవు.

# ప్రోత్సాహం అవసరం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.

# యాదగిరి గుట్టలో యూనివర్సిటీ



మొదటిపేజీ తరువాయి..

అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

మొదటిపేజీ తరువాయి..

తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు. శుక్రవరాం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకింతం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు-కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూకశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా.. కశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరన్నారు పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పునరుద్ఘాటించారు. మన పొరుగు దేశం పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం. మన పర్యాటకాన్ని దెబ్బతీసి పేదల పొట్టగొట్టాలని చూస్తోంది. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీవాలా. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడే అతడు.. ఆ రోజు ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. అతడినీ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు. పాక్ కుయుక్తులను భారత్ ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు.. ఉగ్ర కుట్రలకు దీటుగా బదులిస్తున్నాం. కశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. అమాయక ప్రజల ప్రాణాలు పొట్టనబెట్టుకున్నారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి ఏంటో చూపించాం. సరిగ్గా నెల రోజుల క్రితం పొరుగు దేశంలోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం. పాక్ నాయకత్వానికి నిద్ర లేకుండా చేశాం. ఎన్ని కుట్రలు పన్నినా కశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేరని మోదీ పునరుద్ఘాటించారు. ఈఫిల్ టవర్ కన్నా ఎత్తైన వంతెనను నిర్మించుకున్నాం. భారత ఇంజినీరింగ్ నైపుణ్యానికి చినాబ్ బ్రిడ్జ్ ఓ ప్రతీక. ఈ వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతం పర్యాటక ఆకర్షణగా నిలుస్తుంది.

ఈ బ్రిడ్జ్ నిర్మాణంలో ఎన్నో సవాళ్లు ఎదురైనా.. మాతా వైష్ణోదేవి ఆశీర్వాదంతో ఇది సాధ్యమైంది. ఈ రోజుతో భారత రైల్వే నెట్‌వర్క్‌తో కశ్మీర్ కూడా అనుసంధానమైంది. ఇక కశ్మీర్ నుంచి కన్యాకుమారి అనేది వాస్తవ రూపంలోకి వచ్చినట్లయ్యింది. ఈ రోజు కోసం అనేక తరాలు ఎదురుచూశాయి. సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా 8వ తరగతి నుంచే ఈ ప్రాజెక్ట్ కోసం కలలు కన్నారు. ఇప్పుడు భాజపా ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని ప్రధాని మోదీ తెలిపారు.శతాబ్దాల కలను నెరవేరుస్తూ ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ బ్రిడ్జి చీనాబ్ రైల్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నాడు ప్రారంభించారు. కట్‌డా నుంచి కాశ్మీర్‌కు వెళ్లే వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా వంతెన అందుబాటులోకి వచ్చింది. బ్రిటిషర్ల కాలం నాటి ప్రణాళిక ఇన్నేళ్లకు కార్యరూపం దాల్చిందంటూ ప్రధాని మోదీపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశంసలు కురిపించారు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

75 బేసిస్ పాయింట్ల తగ్గింపు జరిగే అవకాశం ఉంటుంది. దీంతో రెపో రేటు- 5.0నుంచి 5.25కు చేరుకోవచ్చు. దీనివల్ల బ్యాంకులు కూడా రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించడానికి వీలుంటుంది. వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాదిలో వరుసగా ఇది మూడోసారి అని చెప్పాలి. ఫిబ్రవరి, ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గించారు. తాజాగా మళ్లీ వడ్డీ రేట్లు తగ్గించడం ద్వారా వివిధ రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంటుంది. కాబట్టి రుణాలు తీసుకున్న వారందరికీ ఇది శుభవార్త అనే చెప్పాలి. నెలవారీ చెల్లింపుల వాయిదా భారం మోస్తున్న గృహ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి శుభవార్త చెప్పిందనే అనుకోవాలి. కీలక వడ్డీరేట్లను ఏకంగా 50 బేసిస్ పాయింట్లు- తగ్గించి మరింత ఊరట కల్పించింది. తాజా నిర్ణయంతో గృహ రుణగ్రహీతలపై ఈఎంఐ భారం మరింత తగ్గనుంది.ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకున్న వారికి సవరించిన వడ్డీరేటు- ఆధారంగా ఊరట లభించనుంది. 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటు-తో జారీ అయినవే. కాబట్టి వారికి బ్యాంకులు ఆ మేరకు వడ్డీ రేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు.. కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబోతున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు.ఉదాహరణకు ఈ ఏడాది జనవరిలో 20 ఏళ్ల కాలవ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుందాం.

# ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా?

మొదటిపేజీ తరువాయి..

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు.

65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ-ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి.

# ఆగస్టు 3న నీట్

మొదటిపేజీ తరువాయి..

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆమోదం తెలిపింది. జూన్ 15వ తేదీన జరగాల్సిన పరీక్షను ఆగస్టు 3వ తేదీన నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి పీకే మిశ్రా నేతృత్వంలోని బెంచ్.. పరీక్ష వాయిదాపై కేంద్రాన్ని, ఎన్‌బీఈని ప్రశ్నించింది. 'ఇంకా రెండు నెలలు పరీక్షను వాయిదా వేయటం ఎందుకు..జులై రెండు లేదా మూడో వారంలో పరీక్ష నిర్వహించవచ్చుగా' అని అడిగింది. కేంద్రం తరఫున అదనపు సోలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ స్పందిస్తూ..' లాజిస్టికల్ సవాళ్ల కారణంగా పరీక్ష వాయిదా పడింది. పరీక్ష కేంద్రాల సంఖ్యను రెట్టింపు చేయడం, కఠినమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టడం వంటి వాటి కోసం ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. చిన్న పొరపాట్లు- పరీక్ష పక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే పరీక్షను వాయిదా వేయడానికి ఎన్బీఈ నిర్ణయించిందని తెలిపారు.అనంతరం న్యాయమూర్తి మిశ్రా మాట్లాడుతూ.. ' పరీక్ష ఎప్పుడు జరిగినా నిష్పక్షపాతంగా, సమగ్ర భద్రతతో జరగాలని స్పష్టం చేశారు. గత వారం ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించింది. అప్పటి నుంచి మీరు ఏం చేశారంటూ ఎన్‌బీఈని ప్రశ్నించింది. దీనిపై ఎన్‌బీఈ మాట్లాడుతూ.. ' పరీక్ష విషయంలో మేము ఏమాత్రం రాజీ పడదలచుకోవడం లేదని స్పష్టం చేసింది. కాగా, నీట్ పీజీ పరీక్షను రెండు షిఫ్టుల్లో జరపడానికి పర్మిషన్ కోరుతూ ఎన్‌బీఈ గతంలో సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దానిపై విచారణ జరిపిన కోర్టు ఎన్‌బీఈ ప్రతిపాదనను తోసిపుచ్చింది. రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగితే విద్యార్థులపై చెడుగా ప్రభావం చూపే అవకాశం ఉందని అభిప్రాయపడింది. దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో పరీక్ష పెట్టాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే పరీక్ష ఒకే షిఫ్టులో జరపడానికి మరింత సమయం కావాలని బోర్డు కోరింది. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన కోర్టు ఆగస్టు 3వ తేదీన పరీక్ష జరపడానికి అవకాశం కల్పించింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను ముగించాలని ఇటీవల అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ తేదీని జూన్ 15 నుంచి మార్చుకునేందుకు వీలు కల్పించింది.

వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత పరీక్ష (నీట్)కు సంబంధించి ఇటీవల సుప్రీంలో విచారణ జరిగింది. పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడానికి నిరాకరించింది. దానివల్ల కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొంది. పరీక్ష నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించాలని, సురక్షితమైన పరీక్షా కేంద్రాలనే ఎంచుకోవాలని సూచించింది. రెండు ప్రశ్నపత్రాలు ఎప్పటికీ ఒకేవిధమైన కాఠిన్య లేదా సులభ స్థాయిని కలిగిఉండవని అభిప్రాయపడింది. పోటీ-తీవ్రత దృష్ట్యా ప్రతి మార్కు ర్యాంకు నిర్ధరణలో అత్యంత కీలకమేనని తెలిపింది. నార్మలైజేషన్ విధానాన్ని కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రమే అనుసరించాలని, ప్రతి ఏడాదీ నిర్వహించుకొనే పరీక్షకు అది సరికాదని ధర్మాసనం పేర్కొంది.

# శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా గణపతి రూపం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. నిర్జల ఏకాదశి సందర్భంగా శుక్రవారం సంప్రదాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంవత్సరం ఖైరతాబాద్ మహాగణపతి భక్తులకు 69 అడుగుల ఎత్తులో దర్శనమివ్వనున్నాడు. ఈసారి గణపతి రూపాన్ని శ్రీ విశ్వశాంతి మహాశక్తిగా రూపొందిస్తున్నారు. మహాగణపతికి కుడి వైపు శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి దర్శనమిస్తే, ఎడమవైపు లలిత త్రిపురసుందరి మరియు శ్రీ గజ్జలమ్మ దేవి కూడా కొలువై ఉంటారు. ఉత్సవ సమితి సభ్యులు ఈ ఏడాది గణపతి రూపాన్ని అధికారికంగా విడుదల చేశారు. భక్తులకు విశేషంగా ఆకర్షించే విధంగా రూపొందిస్తున్న ఈ గణేశ్ విగ్రహం నిర్మాణం త్వరలో ప్రారంభమవనుంది. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు ఉత్సవ కమిటీలు సిద్ధంగా ఉన్నాయి.కార్యక్రమానికి ఖైరతాబాద్ మహాగణపతి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమాన్ని శ్రీగణేష్ ఉత్సవ కమిటీ-ఖైరతాబాద్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కర్ర పూజ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. రెండు ఉత్సవ కమిటీల అధ్యక్షుడిగా దానం నాగేందర్ నేతృత్వంలో కర్ర పూజ జయప్రదంగా ముగిసింది.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయటపెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు.

65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు.

# ఎదుగుదలను ఓర్వలేక ఆరో పణలు

- తాము ఎస్‌టి లంబాడా జాతికి చెందిన వారమే
- రాజకీయంగా ఎదుర్కొన లేక తప్పుడు ప్రచారం
- కలెక్టర్ ఇచ్చిన గడువు లోగా ఎస్టీ అని నిరూపించుకుంటాం
- మాజీ ఇచ్చోడ మండల ఉపా ధ్యక్షుడు దేవానంద్, వారి కుటుంబ సభ్యులు



**ఇచ్చోడ రూరల్ జూన్ 5, (ప్రజాజ్యోతి) :** ప్రజలలో మంచి పేరు ప్రతిష్ట లు సంపాదించుకొని తాను అంచెలంచలేదుగా ఎదుగుతున్నందుకు ఓర్వలేక కొందరు పనిగట్టుకుని తమపై, తమ కుటుంబ సభ్యులపై తప్పుడు ఆరోపణలు గుప్పిస్తున్నారని తాము ఎస్టీ కాదని అధికారు లను తప్పు దోవ పట్టిస్తున్నార ని ఇచ్చోడా మాజీ మండల ఉపా ధ్యక్షుడు చౌహాన్ దేవా నంద్, మాజీ సర్పంచులు చౌ హాన్ ప్రమీల, చౌహాన్ సునీత లు స్పష్టం చేశారు. గురువా రం ఇచ్చోడ లోని వారినివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు స్థానికంగా త మ ఎదుగుదలను ఓరవలేక తప్పుడు ఆరోపణలు చేస్తు న్నారని వారు ఆరోపించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోని ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. గ తంలో కూడా పలుసార్లు తమ పై ఎస్టీ కాదని తప్పుడు ఆరోప ణలు చేశారని, అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించారని, అయినప్పటి కీ తమపై తప్పుడు ఆరోపణ లు చేస్తూనే ఉన్నారని వారు ఆ రోపించారు. తాము తాత ము త్తాతల నుండి తమ తండ్రులు కూడా ఎస్టీ ధ్రువపత్రాలతోనే కాలం వెళ్ళ దీశారని, అయిన ప్పటికీ తమ పిల్లలు కూడా లంబాడ జాతికి ఎస్టీ జాతికి చెందిన వారమని 1990 నుం చి స్థానికంగా ధ్రువపత్రాలు పొంది రాజకీయంగా ఎదుగుతున్నామని అయినప్పటికీ తమ పట్ల గిట్టని వారు తప్పు డు ఆరోపణలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. గతంలో ప లుమార్లు తమపై ఎస్టీ కాదని ఆరోపణలు చేసినప్పటికీ తా ము ఎస్టీ లంబాడ తెగకు చెం దిన వారమని ఆధారాలతో సహా జిల్లా అధికారులకు నివే దిక సమర్పించామని అయిన ప్పటికీ తిరిగి మరోసారి తమ ఎస్టీ కాదని కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇటీవల కొందరు తమ జాతికి చెందినవారు గిట్టని వారు రాజకీయంగా తమను అణగదుక్కాలని కుట్రతో ఇచ్చోడలో తాము ప్రజాభిప్రాయం ప్రజాభిమానం చురగొన్న నేపథ్యంలో రాజకీయంగా ఎదుగుతున్నందుకు ఓరవలేని కొందరు దుర్మార్గులు తమ పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు ఆరోపించారు తాము ఎస్టీకి చెందిన లంబాడ జాతికి చెందిన వారమని తమ వద్ద పూర్తి ఆధారాలు కూడా ఉన్నాయని ఏ సమయంలోనైనా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని ఇటీవల జిల్లా కలెక్టర్ తమకు నోటీసులు జారీ చేశారని 30 రోజులు ఎస్టీగా నిరూపించుకోవాలని గడువు ఇచ్చారని తాము అందుకు సిద్ధంగా ఉన్నామని పూర్తి ఆధారాలు తో సహా జిల్లా కలెక్టర్కు వివరించడానికి సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా తాము ఇచ్చోడలో ప్రజల అభిమానాలు చూర గొని, ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నామని, అందుకని ప్రజలు తమ పట్ల నమ్మకం ఉంచి ప్రతి సారి గ్రామపంచాయతీ ఎన్ని కల్లో తమ కుటుంబ సభ్యుల ను మాత్రమే గెలిపిస్తున్నారని, అందుకు కొందరు స్వార్థప రు లు, తమ పట్ల గిట్టని వారు తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పుదోవ ప ట్టిస్తున్నారని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే తమకు ఎస్టీ కాదని చేసిన ఉత్తర్వులు జారీ పట్ల తాము తీవ్రంగా ఖం డిస్తున్నామని, అవి తప్పు అని నిరూపించడానికి తాము ఎస్టీ అని నిరూపించడానికి ధ్రు వపత్రాలతో సహా కలెక్టర్ ఇచ్చి న 30 రోజుల గడువు లోగా తా ము నిరూ పిస్తామని, తా ము ఎస్టీ లంబాడ జాతికి చెం దిన వార మేనని నిరూపించ గలుగుతామని వారు అ న్నా రు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా తమ పట్ల కొందరు గిట్టని వారు ఇలాంటి ఆరోపణలు చేస్తు న్నారని వారు పేర్కొన్నారు. ప్రజాసేవ చేస్తూ ప్రజల అభి మానాన్ని చుర గొనేవారు ఇ టువంటి తప్పుడు ఆరోప ణ లు ఏమాత్రం చేయవద్దని ఇక నైనా ప్రజల్లో ఉండి,ప్రజా సేవకే అంకితమై ప్రజాభిమానం చూ రగుణాలే తప్ప ఇటువంటి త ప్పుడు ఆరోపణలు చేయవ ద్దని వారు హితువు పలికారు. తాము ఎస్టి లంబాడ జాతిగా చెందిన వారమేనని అన్ని ఆ ధారాలతో సహా నిరూ పించ డానికి సిద్ధంగా ఉన్నామని వా రు పేర్కొన్నారు. ఈ సమావే శంలో మాజీ మండల ఉపాధ్య క్షులు చౌహన్ దేవ్ దేవానంద్ తో పాటు మాజీ సర్పంచులు ఆయన కుటుంబ సభ్యులు చౌవాన్ ప్రమీల, చౌ వాన్ సునీత తదితరులు కూ డా ఉన్నారు.

# రైతులు ఆయిల్ ఫాం పంటల సాగుపై దృష్టి సారించాలి

- తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందండి - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్







**ఖానాపూర్ జూన్ 6 (ప్రజాజ్యోతి) :** రైతులు తమ వ్యవసాయ భూములలో ఆయిల్ ఫామ్ పంటను పండించాలని, తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కడెం మండల కేంద్రంలోని ఓ రైతు తన పంట పొలంలో పండించిన ఆయిల్ ఫాం మొదటి కోతను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉద్యాన %ఇ% పట్టు పరిశ్రమ మరియు ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫాం సాగు విధానంపై నిర్వహించిన అవగా హన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. రైతులు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలని, ప్రభుత్వం తరుపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

రైతులు తమ పంట పొలాలలో ఆయిల్ ఫాం సాగు చేసిన అనంతరం పంట కోతకు వచ్చే వరకు అంతర్గత పంటలను పండించవచ్చని తెలిపారు.ఖానాపూర్ నియోజకవ ర్గంలోని రైతులు వ్యవసాయ, ఉద్యాన %ఇ% పట్టు పరిశ్రమ శాఖల అధికారుల, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలను పండించి, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందించే పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూమన్న రాజురా సత్యం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది

- తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు
- ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ
- ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 6(ప్రజాజ్యోతి) :** ప్రజా ప్రభుత్వ హయంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం పెంబి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి మనిషి తన జీవిత కాలంలో తనకంటూ ఓ ఇండ్లు కావాలని రాత్రి పగలు కాయకష్టం చేసి సంపాదిస్తాడని, నాడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. పేదల కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పక్ష పార్టీలు ప్రజానికాన్ని తప్పుద్రోవ పట్టించడానికి చూస్తున్నాయని, ప్రజలెవరు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు.కవ్వాల్ అటవీ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలలో అడ్డంకులు ఉన్నాయనిజ్ ప్రభుత్వం తరుపున ఉత్తర్వులు రాగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠపనలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 6(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన జగదంబా మాత, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకేని దయానంద్ రాజురా సత్యం అమంద శ్రీనివాస్ శోభన్ లక్ష్మీకాంతం కిషన్ బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టులకు సదుపాయాలు కల్పించాలి

- హెల్త్ బెనిఫిట్స్ వయం పరిమితి పెంచాలి
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్

**ఖానాపూర్ జూన్ 6 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ లోని హైకోర్టు తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ కార్యాలయంలో తెలంగాణ బార్ కౌన్సిల్ ఛైర్మేన్ నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన అధికారిక సమావేశంలో బార్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కోర్టులకు సంబందించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుల సమక్షంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నిర్మల్ జిల్లా, ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఖానాపూర్ బార్ అసోసియేషన్ తరపున పాల్గొని, న్యాయవాదులకు సంబందించిన సమస్యలపైన అలాగే నూతనంగా ఏర్పాటైన ఖానాపూర్ బార్ అసోసియేషన్ లోని సదుపాయాల అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్స్ గురించి స్టేట్ బార్ కౌన్సిల్ కి ఒక రిప్రజేంటేషన్ అందజేశారు రాష్ట్ర కౌన్సిల్ తీసుకున్నా కొన్ని నిర్ణయాలను ఈ సమావేశంలో మాట్లాడారు. న్యాయవాదులకు తీవ్ర నష్టం చేకూర్చే 41 సిఆర్పిసి,35 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ పై మాట్లాడారు. మోటార్ వెహికిల్ కేసుల్లో ఫైలింగ్ కాలపరిమితి 6 నెలలు కాలయాపన చేయడం ద్వారా న్యాయవాదులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. చివరగా న్యాయవాదుల రక్షణకై ఇన్స్యూరెన్స్, హెల్త్ బెనిఫిట్స్ కి సంబంధించిన వయస్సు పరిమితి 35 సంవత్సరాలే ఉండటాన్ని తీవ్రంగా వ్యతిరేంచారు, ఈ నియమం వల్ల ఎందరో న్యాయవాదులు నష్టపోతున్నారని న్యాయవాది వృత్తినే నమ్ముకొని ప్రాక్టీస్ చేసే వాల్లకి అన్యాయం జరుగుతుందని వయస్సు పరిమితి నీ ఎత్తివేయాలని బార్ కౌన్సిల్ నీ ఖానాపూర్ బార అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ కోరారు.



## ఉన్నత లక్ష్యం కోసం శ్రమించాలి

- ఐటీడీఏ పి.ఓ.ఖుష్బూగుప్తా





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి) :** ఉన్నత లక్ష్యం కోసం విద్యార్థులు శ్రమించాలని హైదరా బా దులోనే మోడల్స్ కళాలలో ఉచి త ఇంటర్ ఐఐటి జేఈఈ కోచింగ్ కొరకు ఎన్నికైన విద్యా ర్థులకు ఉద్బోదించారు. గత ఏప్రిల్ మాసంలో ఆశ్రమంగు రుకుల పాఠశాలలో చదివిన పదవ తరగతి విద్యార్థులను రాత పరీక్ష ఇంటర్వ్యూల ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంబంధించిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది, వీరికి నాణ్యమైన ఐఐటి జేఈఈ కోచింగ్ కోసం ఐటీడీఏ ద్వారా చదివిస్తున్నా మని గిరిజన విద్యార్థులో అపా రమైన ప్రతిభ ఉంటుందని వా రికి ప్రోత్సహించడం ద్వారా వారికి ఉన్నత లక్ష్యం సాధించ డానికి దోహదం చేస్తుందని, ఎంపికైన 15 మంది ప్రతిభ కలిగిన పేద గిరిజన విద్యా ర్థులని వారు జీవితంలో ఉన్న త శిఖరాలను చేరి తిరిగి గిరిజన ప్రజలకు సేవలు అందించా లని ఆకాంక్షిస్తున్నారు, విద్యా ర్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి హైదరాబాదుకు బస్సును జెండా ఊపిరి శుభాకాంక్షలు అందజేశారు,ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అంబాజీ ఏసిఎంఒ జగన్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ ద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు

- ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 5, (ప్రజా జ్యోతి) :** గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు అన్నారు.ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి న భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్క రించాలని సూచించారు. గురు వారం ఆదిలాబాద్ రూరల్ మండలం తంతోలి గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీక రణ ప్రక్రియను పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లా డారు. రెవెన్యూ సదస్సులకు వచ్చే రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మహేష్ నా యకులు దయాకర్, వెంకన్న, ముకుంద్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ పుట్టినరోజు వేడుకలు

- ఆస్పత్రిలో వీల్ చైర్స్ అందజేత - రోగులకు పండ్ల పంపిణీ





**ఖానాపూర్ జూన్ 6(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు బీఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు వీల్ చైర్స్ రోగులకు పండ్ల పంపిణీ చేశారు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ లో విద్యారులకు అల్పాహారం అందించి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసారు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ చౌక్‌లో టపాసులు కాల్చి కేక్ కట్చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పరితపించే నేత పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జాన్సన్ నాయక్ అని కొనియాడారు కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ టు వయా మెట్పల్లి మీదుగా హైదరాబాద్ మబ్బున బస్సు పునర్ ప్రారంభం




**ఖానాపూర్ జూన్ 6( ప్రజా జ్యోతి) :** అనాదిగా వస్తున్న హైదరాబాద్ మబ్బున 5:30 బస్సు శనివారం నుండి ఖానాపూర్ వయా మెట్పల్లి హైదరాబాద్ సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సు పునర్ ప్రారంభిస్తున్నట్లు మెట్పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ తెలిపారు అయితే గత నెలలో రెండు రోజులపాటు నడిపిన బస్సును నిర్మల్ ఆర్మూర్ డిపో ఆక్షేపణలతో నిలిచిపోయిందన్నారు తిరిగి ఈ బస్సును పునరుద్ధ ఘాటిస్తున్నందుకు ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండల ల ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు నిర్మల్ డిపో హైదరాబాద్ బస్సు మబ్బున బంద్ అయిన నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రయాణికులు అన్నారు ఏది ఏమైనా మెట్పల్లి ఆర్టీసీ డిపో బస్సు నడపడం

హర్ష నియమన్నారు ఉదయం 5:30 గంటల నుంచి ఖానాపూర్ వయా మెట్పల్లి మీదుగా ఉదయం 11:30 గంటల వరకు ఎంజీబీఎస్ హైదరాబాద్ చేరుకుంటుందని అన్నారు బస్సును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మెట్పల్లి డిపో మేనేజర్ దేవరాజు కోరారు స్థానిక ప్రయాణికులకు సౌకర్యాన్ని కల్పించే ఈ బస్సు ప్రారంభం పట్ల తిరిగి నిర్మల్ ఆర్మూర్ డిపో ఆర్టీసీ మేనేజర్లు ఎలాంటి ఆక్షేపణలు చేయరాదని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు

## దిలావర్పూర్మం, దపల్లిలలో రెవెన్యూ సదస్సులు



**ఖానాపూర్ జూన్ 6(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ మందపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు దిలావర్ పూర్ లో తాసిల్దార్ సుజాత మందపల్లిలో సీనియర్ అసిస్టెంట్ సి సబితలో ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పట్టా మార్పు సాదా బైనమా తప్పుల పేర్ల సంబంధించిన ఆర్జీలు సమర్పించినట్లు తెలిపారు.

## బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండి పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటునివ్వాలి

– మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ



**వనపర్తి ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** బాల్య వివాహేల నిర్మూలనకు తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించి తమ పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు ఇవ్వాలని మహిళా సాధికార శాఖ కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ శాఖ అధికారి సూచనల మేరకు మహిళా సాధికారిత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ శుక్రవారం పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు బాల్య వివాహల నిర్మూలన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహేల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహేల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఆడ పిల్లలను చదివించాలని, చదువే వెలుగని ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. తలిదండ్రులు బలవంతంగా బాల్య వివాహేలు చేస్తే వ్యతిరేకించాలని సూచించారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సుకన్య సమృద్ధి యోజన, ముద్ర, పిఎంకెవివై, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. బాలల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించి బాల్య వివాహ రహిత సమాజానికి కృషి చేస్తామని ఉపాధి హామీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉపాధి హామీ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు

## గుండుమాల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ




**గుండుమాల్ ప్రతినిధి 06 జూన్ 2025 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన పథకం "ఇందిరమ్మ ఇండ్లు " పథకంలో భాగంగా గుండుమాల్ మండలం లోని కొమ్మూరు, వీరారం తో పాటు పరిసర తాండాలలో జరిగిన "ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ "కార్యక్రమంలో గుండుమాల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ. ఎస్. విక్రమ్ రెడ్డి గారితో పాటు పార్టీ కార్యకర్తలు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ ఎస్. విక్రమ్ రెడ్డి గారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం లో గడిచిన పది సంవత్సరాలలో కొడంగల్ నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని... ప్రజా ప్రభుత్వం లో మన నియోజక వర్గం లో "ఇందిరమ్మ ఇండ్లు " మంజూరు చేసినందుకు ఆయన ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు...

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**నాగిరెడ్డి పేట్(లింగంపేట్),జూన్06(ప్రజాజ్యోతి):** లింగంపేట మండల కేంద్రంలోని శ్రీ మత్తడి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర జాగృతి యువజన విభాగం కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ రెండు లక్షల పదకొండు వేల రూపాయలు విరాళాన్ని శుక్రవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధూర్శెట్టి అశోక్, కోశాధికారి గుజ్జరి మారుతి, గౌరవ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఆలయ కార్యవర్గ సభ్యులు రాజారాం బాలయ్య, పోకల సాయిరాం, సుప్పాల నారాయణ, బైరయ్య, గుండ బాలకిషన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

– డిఇఓ రమేష్ కుమార్

– జిల్లాలో ప్రారంభమైన బడిబాట,

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి




**కల్వకుర్తి, జూన్ 6 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం వెల్దండ, కల్వకుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ రమేష్ కుమార్, బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డిఈఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు అందజేయాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మన పాడు నరసింహులు, యంఈఓలు శంకర్ నాయక్, చంద్రుడు నాయక్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచండి

– జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో విద్యా శాఖ, వైద్య శాఖ, సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో బడి బాట కార్యక్రమం పై సమన్వయ సమావేశం నిర్వహించారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఎన్.యం, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు సమన్వయంతో పని చేసి ఇంటింటికి తిరుగుతూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని ఆదేశించారు. జిల్లాలో చాలా మంది పేద ప్రజలు ఉన్నారని, కేవలం విద్య ద్వారానే తమ తలరాతలు మారుతాయనే ఉద్దేశ్యంతో అప్పులు చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. వాస్తవంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయుల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా నైపుణ్యవంతులు ఉంటారని, ప్రభుత్వ ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించకపోవడం వల్ల పిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం కలగటం లేదన్నారు. ఇప్పుడు అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకాలు సైతం జరిగినందున ఇక తల్లిదండ్రుల నమ్మకాన్ని సాధించి నమోదు శాతం గణనీయంగా పెంచాలని ఆదేశించారు. బడిబాటలో భాగంగ జూన్ 9న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభ నిర్వహించేందుకు రెండు రోజుల ముందు పంచాయతీ సెక్రటరీ ద్వారా నోటీసు జారీ చేసి ప్రజలందరిని సభకు తప్పించాలని సూచించారు. ఈ సభలో బడిబాట కార్యక్రమం తో పాటుగా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బడి బాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు మహిళా సంఘాల నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి బడి ఈడు వచ్చిన పిల్లలను, బడి మానేసిన పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎనిమిది పది తరగతి లోపల బడి మానేసి బాల్య వివాహేలు చేసేందుకు చూస్తుంటారని అందువల్ల డ్రాప్ అవుట్ అమ్మాయిలను అందరిని పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. జిల్లాలో 330 ఎన్రోల్మెంట్ పాఠశాలలు ఉన్నాయని వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. జూన్ 10వ తేదీ లోపల అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ఏక రూప దుస్తులు పాఠశాలలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని అదే రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మండల విద్యాధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఇప్పటి నుంచే పకడ్బందిగా కార్యాచరణ చేపట్టాలి

– రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, జూన్ 06 (ప్రజా జ్యోతి):** గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రాంతాల్లో దోమల నివారణకు ఇప్పటి నుంచే పకడ్బందీగా కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. డ్రై డే ఫ్రై డే లో భాగంగా శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 4వ వార్డు, 11వ వార్డు, మదనపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలో కలెక్టర్ సందర్శించారు. డ్రై డే పాటిస్తున్న విధానాలను, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. గత సంవత్సరం ఎక్కడైతే డెంగ్యూ, చికన్ గునియా కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో తిరిగి దోమలు ప్రబలి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. ఇలాంటి ప్రాంతాల్లో ఇప్పటి నుంచే పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి ఇంటి పరిసరాల్లో, ఇంటి పై కప్పు పై ఎక్కడ నిలువ నీరు ఆగకుండా నీరు పారవేయాలనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాత టైర్లు, పాత బకెట్లు, సీసా మూతలు, మూతల్లేని ట్యాంకుల్లో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరికైనా జ్వరం లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే చేయాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. డెంగ్యూ, చికెన్ గునియా కేసులు నమోదు కాకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలను సూచించారు. శుక్రవారం మాదాపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే గ్రామంలో ఉంటారు కాబట్టి ప్రజలు తమ భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని సూచించారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్, సాదాబైనామా వంటి సమస్యలకు నోటీసులు జారి చేసి పంచనామ అనంతరం పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు. భూ సమస్యలకు సంబంధించిన సమస్యలు భూ భారతి రెవెన్యూ సదస్సులలో పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు. చౌక ధర దుకాణాల్లో రికార్డులు సరిగ్గా నిర్వహించాలి ప్రతి చౌక ధర దుకాణంలో బియ్యం నిల్వలు, లబ్ధిదారులకు ఇచ్చిన బియ్యం తదితర రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. మదనపూర్ మండలంలోని దంతనూరు గ్రామంలోని చౌక ధర దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. బియ్యం బాగుందా ఇదే బియ్యం తింటున్నారా అనే వివరాలు అడుగగా బియ్యం బాగుందని, ఇదే బియ్యం తింటున్నామనీ కలెక్టర్ కు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య, తహసిల్దార్ అబ్రహం లింకన్ ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పెద్ద ధన్వాడ ఇథనాలు కంపెనీపై పోరాటం చేస్తున్న రైతాంగాన్ని అరెస్టు చేయడం పై గ్రామానికి మాట్లాడడానికి వెళ్తున్న అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులను అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నా



**జూన్ 6 ఐజ (ప్రజా జ్యోతి)** ఈ సందర్భంగా వారు ఐజ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ. పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీ వల్ల వాయు కాలుష్యం ,జల కాలుష్యం వల్ల జీవరాసులకు మనుగడకు భవిష్యత్ తరాలుఅంతరించే ప్రమాదం ఉందని.పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు తెలిపారు .అలాగే నేడు సెల్ఫోన్లో గూగుల్ సెర్చ్ ద్వారా వివిధ మాధ్యమాల ద్వారా ఇథనాల్మగురించి తెలుసుకున్న ప్రజలు జీవించే హక్కుకు భంగం కలుగుతుందని తెలుసుకున్న వారు .చైతన్యమై ప్రారంభం నుండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు చేపట్టారాదని శాంతియుతంగా చట్టబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న క్రమంలో, అధికారపక్ష నాయకుడు వారిని దీక్ష విరమించి హైదరాబాదకు రమ్మని పిలిపించుకొని మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ నిర్మాణం చేయకుండా చూస్తామని హామీ ఇచ్చి పంపారు .మళ్లీ గద్వాల ఆర్డిఓ సమక్షంలో రైతులతో కంపెనీ యజమానికూర్చోబెట్టి చర్చలు జరిపారు. రైతులు ఒప్పుకోలేదు .అయితే నేడు వ్యవసాయ పనులను ప్రారంభ సమయంలో ప్రజలు పనులకు వెళుతుంటారు పట్టించుకోరని కుట్రతో కంపెనీ పనులను రాత్రికి రాత్రి కంటైనర్ వివిధ రకాల వాహనాలు , గుడారాలు ఏర్పాటు చేయడాన్ని ప్రజలు రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని మొదటి రోజు చేపట్టారు .రెండో రోజు యధావిధిగా నిరసన కార్యక్రమానికి కూర్చున్న వారి దగ్గరకు కంపెనీ బోన్సర్ యజమాని కుమారుడు వచ్చి మేము ఇక్కడ గీత గీస్తున్నాం దమ్ముంటే గీత దాటితే మా తడాఖా ఏందో చూపిస్తామని సవాల్ చేయడంతో మా గ్రామానికి వచ్చి మాకే సవాల్ చేస్తారా అనే అవమానంగా భావించి ఆత్మగౌరవంతో ఆ గీతను ఒక మహిళ తొక్కడం జరిగింది .కంపెనీ గుండాలు కర్రలతో దాడి చేయడంతో ఆమె రక్తంలో తడిసిపోవడాన్ని చూసిన ప్రజలు ఆవేశంతో కంపెనీ వస్తువులను ధ్వంసం చేయడమే కాకుండా దహనం చేయడం జరిగింది. ఇక్కడ పోలీసులు కూడా ప్రజలను లాఠీచార్జితో పారదొలారు,ఆ సమయంలో ప్రజలకు గాయాలు జరిగాయి .కానీ రాజోలు ఎస్సై అత్యుత్సాహంతో తనకు ఎలాంటి గాయం కాకుండా తనపై దాడి చేశారని ఆయన కూడా తప్పుడు ఫిర్యాదుతో కేసులు నమోదు చేయడం శోచనీయం అలాగే అరెస్ట్ అయిన వాళ్ల కుటుంబాలకు పరామర్శించి డానికి ,నైతిక మద్దతు ఇవ్వడానికి వెళ్ళుచున్న అఖిలపక్ష నాయకులను నాగర్ దొడ్డి వెంకట రాములు,కురువపల్లయ్య ,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి కే గోపాల్ ,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిఆంజనేయులు ,సిపిఐఎం పార్టీ జిల్లాకార్యదర్శి, వెంకటస్వామి, సిఐటియు నాయకులు నరసింహ ,బహుజన రాజ్యసమితి నాయకులు వినోద్ కుమార్ , మానవతా విలువలు లేని పోలీసులువీరిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వివిధ సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగిందిఉమ్మడి జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు. ఎండి సుభాన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు పి విజయభాస్కర్ రెడ్డి ,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరేలిదానయ్య, వ్యవసా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు. ఆశన్న, బహుజన రాజ్యసమితి జిల్లా అధ్యక్షులు. వాల్మీకి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అభినందనీయం

– వాసవి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు

**కల్వకుర్తి జూన్ 6 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అభినందనీయమని వాసవి దేవాలయ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పదవతరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మంచి ప్రతిభ కనబరిచిన 10 మంది పదవతరగతి,10మంది ఇంటర్మీడియట్ ద్వితీయ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ మహళ సంఘం, యువజన విభాగం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించడం అభినందనీయం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మహాసభ పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్ లో మరింత మందికి ఇచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మహిళ సంఘం అధ్యక్షురాలు గోవిందు మౌనిక, యువజన విభాగం అధ్యక్షుడు సంబు తరుణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు కోందురు కృష్ణయ్య, గార్లపాటి శ్రీనివాసులు, అధనపు ప్రధాన కార్యదర్శి దొంతు శ్రీనివాసులు, మండలం, పట్టణం కోశాధికారి లు ఆకుతోట రవి, జూలూరి వీరష్, మహిళా ప్రధాన కార్యదర్శి రాణి, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి గుండల రేవంత్, నితిన్, సంఘం నాయకులు గుండ కృష్ణయ్య,జూలూరి ప్రకాష్, శోభన్ బాబు, మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# నకిలీల.. గుట్టురట్టు



## నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 06, ప్రజాజ్యోతి :** రెండు వేర్వేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకొని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు నకిలీ పురుగు మందుల తయారీకి అవసరమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో జయదీప్ గౌతమ్ (33), మేడ్చల్ మల్కాజిగిరి. ముద్దంగుల ఆదిత్య (32), మోహిదీపట్నం హైదరాబాద్, మాచబోయిన తిరుపతి (35), నాగారం గ్రామం పరకాల మండలం. అన్నం కుమారస్వామి (42), పాపయ్యపల్లి చేల్పూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం.బెరి రెడ్డి మర్రి రెడ్డి, (42), ఎల్కతుర్తి హవేలీ, గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా, తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి (37), సంగారెడ్డి జిల్లా, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ (36) సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు, వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాచబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ, కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య, కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు. మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని



పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, మామూనూర్ ఏసిపి వెంకటేష్, పరకాల ఏసిపి సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్, సార్లరాజు, రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్, పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యం-జన్నే మొగిలి



**శాయంపేట జూన్ 6 ప్రజా జ్యోతి :** భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి అన్నారు. శుక్రవారం మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై బిజెపి జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి 11 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని భారతదేశం 2047 నాటికి ఒక పూర్తిగా వికసిత దేశంగా మారాలన్న దృష్టితో ఏర్పడిన అభిప్రాయం అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన దేశంగా నిలిపే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం ఆర్థిక అభివృద్ధి, ఉత్పాదకతను పెంచడం, ఉద్యోగావకాశాలను సృష్టించడం, ఐటీ, మానుఫాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో అభివృద్ధి చెందాలి, సమాజ పరంగా సమగ్రత, సామాజిక సమానత్వం, లింగ సమానత్వం, విద్యా వృద్ధి ఆరోగ్య సదుపాయాల వృద్ధి పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన, పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధి గ్రీన్ ఎనర్జీ, పునరుత్పాదక శక్తుల ప్రోత్సాహం కాలుష్య నియంత్రణ, నీటి వనరుల పరిరక్షణ,సాంకేతికత ఆధారిత అభివృద్ధి డిజిటల్ ఇండియా అభియాన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, స్పేస్ టెక్నా లజీ వంటి రంగాల్లో ముందంజ,భారత విలువలు మరియు సంస్కృతిని పరిరక్షించు కుంటూ అభివృద్ధి సంస్కృతి, భాషలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఆధునికతను అంగీకరించడం ఇది భారత యువతకు ఒక ప్రేరణాత్మక దిశను చూపుతుంది అన్నారు. ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులు, సంస్కర ణలు ఒక దీర్ఘకాలిక దృష్టికోణంతో అమలవు తాయి. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థానం మరింత శక్తివంతంగా మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లాడే శివ, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు మామిడి విజయ్, భూత్ అధ్యక్షులు చెక్క దినేష్,భూతం తిరుపతి, మండల కార్యదర్శులు మేకల సుమన్, వంగరి శివ శంకర్,కొంగరి భారతి, సీనియర్ నాయకులు మోత్కూరు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, వంగల భాస్కర్ రెడ్డి, మునుకుంట్ల చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్, మూడేడ్ల పైడి, పరుషబోయిన శంకర్, బత్తుల రాజేష్, కొంగర సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడేడ్ల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల గెలిపే బిజెపి లక్ష్యం



### డా. కాళీ ప్రసాద్ రావు. డా.సంతోష్ కుమార్

**పరకాల. జూన్ 06, ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికలలో పరకాలలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పిలుపునిచ్చారు. పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో శుక్రవారం పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ తొలి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెండా ఆవిష్కరించగా కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, జిల్లా నాయకులు కూతురు రాజు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని నిర్వహించారు. కార్యవర్గ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో డాక్టర్ కాళి ప్రసాద్ రావు, డాక్టర్ సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ విజయం సాధించే దిశగా నూతన కార్యవర్గం పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చలేదని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ సెంటిమెంట్ తో తెలంగాణలో





పది సంవత్సరాలు బిఆర్ఎస్ తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీసిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వక్రీకరిస్తున్నారని నిజానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి జాతీయ రహదారులు, రైల్వేలు, ప్రజా సంక్షేమ పథకాలు ఎన్నో ఇచ్చి రాష్ట్ర అభివృద్ధి పరుస్తున్న విషయం ఒక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుస్తలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఫ్రీ బస్ తప్ప ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. సరస్వతి పుష్కరాలను అపహాస్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గెలవదనే భయంతో ఎన్నికలను దాటవేస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రజల సమస్యలను బయటకు తీసుకువచ్చి ప్రజల పక్షాన నిలబడుతుందని దేశంలోని ప్రతి ఒక కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశంలో టెర్రరిజాన్ని రూపుమాపిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ అని అభివర్ణించారు. పరకాలలో ఏమి సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి పనులు చేయడం లేదని 100 పడకల హాస్పిటల్ నిర్మాణం నత్తనడక నడుస్తుందని అన్నారు. పాత ఎమ్మెల్యే చుట్టూ ఉండి పరకాలకు అన్యాయం చేసిన వ్యక్తులే నేడు కొత్త ఎమ్మెల్యే చూట్టు ఉన్నారని పరకాల అభివృద్ధి చెందాలంటే ఒక బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవనూరి మేఘనాథ్, మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతులాల్, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘు పురుషోత్తం, నాగెల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్, మహిళా నాయకురాలు కుక్కల సునంద, పావుశెట్టి సునీత, పావుశెట్టి శ్రీనివాస్, పరకాల పోలింగ్ బూత్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఫర్టిలైజర్ నూతన కమిటీని సన్మానించిన వరికేల



**పరకాల. జూన్ 06, ప్రజాజ్యోతి :** పరకాల మండల ఎరువులు పురుగు మందులు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు, ఎర్ర లక్ష్మణ్ లను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా రైతులకు న్యాయం జరిగే విధంగా నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు లంకదాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల



**పరకాల, జూన్ 06, ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తంగిళ్ళ రమ బాపు రెడ్డి కుమారుడు ప్రితమ్ రెడ్డి సాయి సుచిత్ర రెడ్డి ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారి వెంట వరికెల కిషన్ రావు, నాగూర్ల సంతోష్ రావు, దేవేందర్, యాకోబు రెడ్డి, నవీన్ రెడ్డి, శివరావు కిషన్ రావు, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో రిషిక తల్లి పిల్లల వైద్య సేవలు

**భీమదేవరపల్లి జూన్ 6 ప్రజాజ్యోతి :** తల్లి పిల్లలకు ఒకే దగ్గర వైద్యం ఆలోచనతో మండలంలోని కొత్తకొండ, చంటయ్యపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ పిల్లల డాక్టర్ ఇప్పుడు జమ్మికుంటలో తల్లి పిల్లల పూర్తి ఆరోగ్య సంరక్షణ ఒకే చోట ఏర్పాటు చేశారు. డా. కె.జ్యోతిరెడ్డి ఎమ్మెస్, ఓబిజి, ఎఫ్ఎంఏఎస్, డిఎంఏఎస్ డాక్టర్ చే వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రమేష్ తెలిపారు. ఇట్టి ఆసుపత్రిలో ల్యాపరోస్కోపిక్ సర్జన్, ఇన్ఫర్టిలిటీ స్పెషలిస్ట్, స్త్రీల, ప్రసూతి వైద్య నిపుణురాలు పరీక్షలు నిర్వహిస్తారు. శుక్రవారం ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారన్నారు. రిషిక తల్లి పిల్లల ఆస్పత్రిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్, నార్మల్ డెలివరి, సిజీరియన్ డెలివరీస్, హై రిస్క్ ప్రెగ్నెన్సీ, నెలసిరి సమస్యలు తెల్లబట్ట, ఎర్రబట్ట, లాప్రొస్కోపిక్ సేవలు,గర్భశాయ శస్త్ర చికిత్సలు చేయబడును. ఇట్టి సదుపాయాలను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రమేష్ కోరారు. వీణవంక రోడ్, గాయత్రి బ్యాంక్ ప్రక్కన, జమ్మికుంట, జి? కరీంనగర్. 8886887470, 9177805596 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

– ప్రధానోపాధ్యాయురాలు, శ్రీలత,



**శాయంపేట జూన్ 6 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘ బడి బాట ‘ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీలత బడిబాట కార్యక్రమం కరపత్రం ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య గూర్చి తెలియజేశారు. అనంతరం శాయంపేట చౌరస్తాలో ఉపాధ్యాయులతో కలిసి ప్రధానోపాధ్యాయురాలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గూర్చి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తున్నామని ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందిస్తూ భోజన సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో 2025 ఎస్ ఎస్ సి ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లు ఎన్. అక్షయ, డి. సాయి శ్రీ ,ఎండి. అఫ్రీన్ లకు ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ బాబు, సుజాత ,లక్ష్మీబాయి ,రేణుక ,గీత, కుమారస్వామి, రంజిత్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ మెంబర్స్, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూవివాదాల పరిష్కారానికి భూభారతి..

– రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి – తహసిల్దార్ రాజేష్....



**భీమదేవరపల్లి జూన్ 6 ప్రజా జ్యోతి :** మండలంలోని రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తు చేసి భూ వివాదాలను పరిష్కరించుకోవాలని మండల తాహసిల్దార్ రాజేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో తాహసిల్దార్ రాజేష్, డిప్యూటీ తాహసిల్దార్ సూర్య నాయక్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందించి అధికారులకు సహకరించి భూ సమస్యల పరిష్కారం అయ్యేలా చూసుకోవాలని ఆయన సూచించారు. కొత్తకొండ, ధర్మారం, చంటయ్యపల్లి గ్రామాలు చెందిన రైతుల 158 దరఖాస్తులు వచ్చినట్లు, క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలన అనంతరం సమస్యలు పరిష్కరిస్తామని తాహసిల్దార్ తెలిపారుఈ కార్యక్రమంలో డిటి సూర్య నాయక్, ఆర్ఐలు రాజు, శ్రీధర్, ఆపరేటర్ సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ సీమన్ నాయక్, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

– ఎంపీడీఓ వీరాస్వామి.బడి



**గూడూరు, జూన్ 06 ప్రజాజ్యోతి :** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చేర్పించాలని గూడూరు ఎంపీడీఓ వీరాస్వామి అన్నారు. శుక్రవారం బడి బాటలో భాగంగా గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర,బాలికల ఉన్నత పాఠశాల,ఎంపీపీఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ కలిసి గూడూరు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ గూడూరు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈ బడి బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో వీరస్వామి హాజరైనారు. ఈసందర్భంగా ఎంపీడీఓ వీరాస్వామి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని,ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిదని,ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు గుడ్లు,సన్న బియ్యంతో అన్నం, ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని, అత్యున్నతమైనటువంటి అర్హతలు కలిగినటువంటి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని అన్నారు.గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రైవేట్ బడుల మోజులో పడి డబ్బులు వృధా చేసుకోవద్దని అన్నారు.ఈసందర్భంగా ఉపాధ్యాయులందరు కలిసి బడిబాట ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హరిశంకర్, శరత్ బాబు,శ్రీనివాస్, శ్రీధర్,రాజు,అనిల్ కుమార్,యాకలక్ష్మి, సులోచన,ప్రమీల సంధ్యారాణి,జయశ్రీ,జీపీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం



**వరంగల్ తూర్పు జూన్ 06 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా ఖిలవరంగల్ మండలం లోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాలు నరేంద్రస్వామి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం మైసయ్య నగర్ లోని పిల్లలతల్లిదండ్రుల అందరిని పిలిపించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అన్ని రకాల సౌకర్యాల గురించి వివరించడం జరిగింది.ముఖ్యంగా విద్యార్థులకి ఉచితంగా నోట్బుక్స్,టెక్స్టుబుక్స్,యూనిఫార్మ్స్ స్కాలర్షిప్స్,సన్న బియ్యంతో కూడినటువంటి భోజనం ఇంకా అనేక రకాల సౌకర్యాల గురించి వివరించి వారి యొక్క పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకి బాసర ట్రిపుల్ ఐటీ లాంటి అనేక విద్యాలయాల్లో మంచి అవకాశాలుంటాయని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తిరుపతి, లక్ష్మీనారాయణ,శ్రీనివాసు, దేవరాజు అంజయ్య, నరేందర్, రంగాచారి, సంపత్,కవిత,స్వప్న, సుహాసిని, ధనలక్ష్మీ, భవాని, కిరణ్మయి మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి

కోదాడ టౌన్, జూన్ 6( ప్రజా జ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవిస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని







కోమరబండ 10వ వార్డులో వందరోజుల కార్యచరణ అమలులో భాగంగా స్థానికులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి స్థానికులకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీముఖి, ఎస్సై సురేష్, ఈ ఈ భవాని, వార్డు ఆఫీసర్లు జానిమియా, సాయికృష్ణ, రాజయ్య, ఏఎన్ఎం నీరజ ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడి పిలుస్తుంది..

### సర్కారు బడిలోనే ఉన్నతమైన విద్య

ఆత్మకూర్ ఎం జూన్ 6 (ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి బాట కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు మజ్జిగ బాలరాజు మాట్లాడుతూ%ౌ%ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా



పలువురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యను అభ్యసించాలని వారి తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, డిజిటల్ బోధన, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం మరియు అత్యాధునికమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుదన్నారు. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశం జన్మదినం సందర్భముగా చిన్నారులకు అన్నదానం, పండ్లు పంపిణి


వలిగొండ, జూన్06(ప్రజాజ్యోతి న్యూస్): మండలంలోని టేకుకసోమారం కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చేగూరి



మల్లేశం జన్మదినం సందర్భముగా ఆయన అభిమానులు కేకు కట్ చేసి ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణి చేసి, చిన్నారులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మల్లేశం యువసేన సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్స్ రాక చీకట్లో ప్రజల ఇబ్బందులు

నాంపల్లి,జూన్,06(ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో ఎస్సీ కాలనీలో స్తంభాలకు వీధిలైట్స్ రాక చీకట్లో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు వెల్లడించారు. చీకట్లో రోడ్లపై బయటికి వెళ్లాలంటే ఏమి కనిపించకుండా ఉందని, చీకట్లో విష పురుగులు ఉంటాయని భయంతో బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. లైట్స్ కు కావలసిన రూపాయలు ప్రజలు ఇస్తామని, లైట్స్ స్తంభాలకు బిగించమని చెప్పినట్లు తెలిపారు. అయినా గ్రామపంచాయతీ అధికారులు స్పందించడం లేదన్నారు. అదేవిధంగా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు, పాదచారులు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. గ్రామాల్లో అధికారుల పర్యవేక్షణ సరిగా లేదన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు చెబుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని, ఒకవేళ ఉన్న స్పందించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలని గ్రామాల సమస్యలు తీరేల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీకాంత్, సత్తమ్మ, రవి, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## సంస్థాన్ నారాయణపురంలో అమ్మ మాట అంగన్వాడి బాట

### పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పిలుపు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 06, (ప్రజా జ్యోతి) : తల్లిదండ్రులు మూడేళ్ల వయసున్న తమ





చిన్నపిల్లలను ముందు అంగన్వాడి పాఠశాలలలో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పిలుపునిచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శు క్రవారం " అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమం నిర్వహించారు. తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్లు ఆయాలు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను అంగన్వాడి పాఠశాలలో చేర్పిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా అందించే పోషకాహారం సకాలంలో అందుతుందన్నారు. గర్భిణీలు చిన్నపిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్లు అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు మానసిక వికాసాన్ని కలిగిస్తారని, ఆట పాటలతో శారీరక ఎదుగుదలకు తోడ్పడతారని తెలిపారు. ఆట పాటల ద్వారా విద్యను బోధిస్తారని దీనితో పిల్లల్లో మంచి నైపుణ్యం ఎదుగుదల వస్తుందన్నారు. ముందుగా అంగన్వాడి కేంద్రాలలో చేర్పించిన చదివిన పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో చదివే పిల్లల కంటే మానసిక వికాసంలో ముందుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి టీచర్లు ఎలగందుల అరుణ, బద్దుల అరుణ, చిలువేరు సునీత, ధరణి మంజుల, బొల్ల జయమ్మ, పోలోజు అలివేలు మంగ, సోమమ్మ, ఆయాలు సంగీత, విమల, తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐదవ అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## అరెస్టులు కాదు.. పెండింగ్ బిల్లులు చెల్లించండి

### రాష్ట్ర సర్పంచుల సంఘం జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్

### సీఎం పర్యటన సందర్భంగా మాజీ సర్పంచుల అరెస్టులు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 06, (ప్రజాజ్యోతి) : సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించమంటే ప్రభుత్వం అరెస్టులు చేయడం హేయమైన



చర్యని రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ జిల్లాలో పర్యటిస్తే ఆ జిల్లాలోని సర్పంచుల అందర్నీ ముందస్తుగా అరెస్ట్ చేయడాఎన్ని తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్లోనే నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని సుర్వి యాదయ్య గౌడ్ తో సహా పలువురు మాజీ సర్పంచులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ సర్పంచులుగా లక్షలాది రూపాయలను అప్పులు చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తే ఆ బిల్లులను చెల్లించాలని కోరితే అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. గత 17 నెలలుగా ముఖ్యమంత్రి నుంచి మండల అధికారి వరకు సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని అనేక రకాలుగా నిరసనలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం సర్పంచులపై సానుభూతి లేకుండా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చెబుతూనే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం లేదా అని ప్రశ్నించారు. తామంతా ప్రజల కోసమే పనిచేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రజల కోసం పనిచేసిన సర్పంచ్లను అప్పుల పాలు చేసి ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. ఇకనైనా అరెస్టులు మాని సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాకే సర్పంచులు ఎన్నికలు నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, సంస్థాన్ నారాయణపురం, గుడిమల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, సిద్ధగోని శ్రీనివాస గౌడ్, సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షుడు పానుబోతు పాండురంగ నాయక్, సర్పంచులు మైళా యాదవ రెడ్డి, కట్టెల బిక్షపతి, జక్కర్తి పాపయ్య, మన్నే పుష్పలత చిత్రసేనారెడ్డి, దోనూరు శేఖర్ రెడ్డి, జింకల ఫకీర్ తదితరులు ఉన్నారు.

## పంట మార్పిడితో సుస్థిర ఆదాయం

హాలియా,జూన్6(ప్రజా జ్యోతి) : పంట మార్పిడి విధానంతో రైతులు సుస్థిర ఆదాయం అధిక దిగుబడి పొందవచ్చని ఆచార్య ఎన్జీరంగా కంపాసాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు వి.శ్రీ రమ్య జీ.స్వాతి లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని హజారి గూడెంలో శాస్త్రవేత్తలు రైతులకు సాగు పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు వాడడం వలన భూసారం తగ్గిపోతుందని అన్నారు. సేంద్రీయ ఎరువులను వాడితే భూసారాన్ని కాపాడుకోవడంతోపాటు పంట దిగుబడి సైతం పెరుగుతుందని చెప్పారు. లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలను విక్రయించి సీజన్ పూర్తి అయ్యేవరకు అట్టి రసీదులను భద్రపరచాలని సూచించారు. ఇంచార్జ్ ఏడిఏ మండల వ్యవసాయ అధికారి సరిత మాట్లాడుతూ వరి సాగులో సస్యరక్షణ చర్యలను పాటించాలని,నేల భౌతిక స్థితిని



కాపాడుకొని పచ్చి రొట్ట పంట సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. మురళి,మండల వ్యవసాయ విస్తరణ అధికారి విజయ్,ఏ. అఖిల్,పంచాయతీ సెక్రెటరీ కే. సుజాత,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఆర్. మధుసూదన్,రైతులు పాల్గొన్నారు.

## సర్కారు బడిలోనే నాణ్యమైన విద్య

హాలియా,జూన్6(ప్రజా జ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని,విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణం లో నేర్చుకోగలుగుతారని జన విజ్ఞాన వేదిక నాయకులు,సామాజిక వేత్త డాక్టర్ మువ్వా రామారావు అన్నారు.శు క్రవారం మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన బడిబాట కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.చింతగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మువ్వా రామారావు మాట్లాడుతూ చింతగూడెం పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల హర్షం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక అతిథి బైరెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం ఉంటుందని ప్రకటించారు.సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని సూచించారు.కూరాకుల రామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి వల్లనే చింతగూడెం ఉన్నత పాఠశాలలో సత్ఫలితాలు వస్తున్నాయి అన్నారు.ఈ సందర్భంగా గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అందరినీ నగదు బహుమతి,జ్ఞాపికలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ కూరాకుల మాధవి,వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సత్యవతి,మధు,మద్దెల ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం గడ్డం శ్యాంప్రసాద్,ఎం.డి పాషా, పురం వెంకటయ్య,పేర్ల వెంకటేశ్వర్లు,దూసరి మధు, మోహియుద్దీన్,ఉమాదేవి,శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

### శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్న మావోయిస్టులు

మునుగోడు: జూన్06.( ప్రజా జ్యోతి న్యూస్): మునుగోడు మండలం కేంద్రంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న విలేఖర సమావేశంలో మాట్లాడుతూ మావోయిస్టులు కూడా భారతీయులే వారిని



చంపడం రాజ్యాంగ విరుద్ధం మరియు కేంద్ర ప్రభుత్వం కంచెను వేసినట్లుగా భారతదేశ ప్రజలను ప్రాణాలను కాపాడవలసిన ప్రభుత్వం అట్లు మావోయిస్టులను ఇటు పోలీసుల ప్రాణాలతో చెలగాటమాడుతూ భారతీయులను నిర్దాక్షణంగా చంపడం ఇంతకైనా ఘోరం ఎక్కడ ఉండదు. ముఖ్యంగా మావోయిస్టు పార్టీ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్టీ కానీ ఒక భారతదేశంలో ఎర్రజెండా మావోయిస్టు పార్టీని అంతం చేసినంత మాత్రాన ఆ పార్టీ అంతం కాదు ఒక మావోయిస్టు చనిపోతే 100 మంది మావోయిస్టులు పుడతారు కానీ ఈ కేంద్ర ప్రభుత్వం ఈ తప్పుడు విధానాలను అనుసరిస్తూ ప్రజలను తప్పుతో పట్టిస్తూ మావోయిస్టులు వారి అక్రమాలకు వారు చేసే దోపిలను వారు చేసే కుట్రను ఎక్కడ ఎదిరిస్తారని ముందస్తుగా మావోయిస్టులను అంతం చేయుటకు పూనుకున్నది పూనుకున్నంత మాత్రాన మావోయిస్టులు అంతం కారు మళ్లీ మళ్లీ పుడుతూ ఉంటారు కావున కేంద్ర ప్రభుత్వం తమ విధానాలను మార్చుకొని అటు మావోయిస్టు ప్రాణాలను పోలీసుల ప్రాణాలను ప్రజల ప్రాణాలను కాపాడి మావోయిస్టులను ఇప్పటికైనా శాంతి చర్చలు జరిపి దేశ శాంతిని నడిపించాలని మునుగోడు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మిర్యాల వెంకన్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

## ఎమ్మెల్యే బీర్ల జన్మదిన సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి సరుకులు అందజేత

ఆత్మకూర్ ఎం, జూన్ 6 (ప్రజా జ్యోతి): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా ఆత్మకూరు మండలం పారుపల్లి గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ బండ హంసమ్మ




నరసయ్య వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులకు ఇతరత్రా సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తౌటి నర్సిరెడ్డి ఆంజనేయులు మౌలానా శ్రీను శంకర్ స్వామి రవీందర్ కృష్ణారెడ్డి సాయిబాబా కృష్ణ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సులను సమస్యలు పరిష్కారం

### -నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య

నిడమనూరు,జూన్ 6 (ప్రజాజ్యోతి) : భూ భారతి చట్టం-2025 లో భూ సమస్యలన్ని పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని గుంటిపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ



సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం -2025 తీసుకొచ్చిందని తెలిపారు. చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు.అనంతరం గ్రామానికి చెందిన రైతులు పలు సమస్యలపై 54 దరఖాస్తులు అందించారు. ఇందులో పెండింగ్ మ్యుటేషన్- 1,విస్తీర్ణం సవరణ- 3,పివోటీ -24,ప్రభుత్వ భూమిలో ఫౌతి -19, పివోబి రిమూవల్ - 6, సాదా బైనామ1 లు దరఖాస్తులు అందాయి.ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి ,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు,సిహెచ్ జనార్ధన్, అనిల్,రెవిన్యూ సిబ్బంది,గ్రామ శాఖ అధ్యక్షులు రూపాని కృష్ణయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాషా ,శిరీషాల యాదగిరి, సైదాచారి ,మర్రి మల్లయ్య ,సిరిశాల మల్లేష్, రైతులు,తదితరులు, పాల్గొన్నారు.

## తడి చెత్తను ఇంటి ఆవరణలోనే సేంద్రీయ ఎరువుగా మార్చాలి

### - అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోష్ణ , మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి): మహిళలు తమ ఇంటిలో ఏర్పడే చెత్తను వేరుగా చేసి తడి చెత్తను ఇంటి ఆవరణలోనే సేంద్రీయ ఎరువుగా తయారు చేయడం లాంటి మెళుకువలను నేర్చుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోష్ణ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజున 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 02.06.2025 నుండి 10.09.2025 వృత్తి వ్యాపార లైసెన్స్ లేని షాపు యజమానుదారులకు లైసెన్స్ తీసుకొవలని నోటీసులు జారీ చేశారు. అనంతరం వినోభా మందిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశములో అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోష్ణ, మున్సిపల్ కమీషనర్ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణ, వీధి కుక్కల నుండి ఎలా రక్షించుకోవాలో మహిళ సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎవరు కూడా చెత్తను వీదుల వెంట వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ కవర్ల వాడకమును తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ మేనేజర్ ఎన్. నిర్మల, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, మరియు పారిశుద్య సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



నాగిరెడ్డిపేట్,జూన్6(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి దల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను నెరవేర్చాలని ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని,ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్ కుమార్ నాయకులు సంతోష్ కుమార్,సాయిలు,నర్సింలు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావుకు అస్వస్థత



కామారెడ్డి ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్ 6 హైదరాబాద్ లోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని శుక్రవారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## సీడ్ షాపులపై టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు



రాజంపేట జూన్ 6 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలోని పలు విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. విత్తనాల నాణ్యతను నిర్ధారించేందుకు అధికారులు షాపుల స్టాక్ రిజిస్టర్లు, లభ్యత వివరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అపర్ణ, మండల వ్యవసాయ అధికారి శృతి, రాజంపేట ఏఎస్ఐ సంజీవులు పాల్గొన్నారు. ప్రతి షాపులో ఉంచిన విత్తన స్టాక్‌ను పరిశీలించి, సరైన లేబుల్స్, వినియోగ తేది, రసీదుల సమాచారాన్ని సుదీర్ఘంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, "రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. డీలర్లు నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలి. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లైసెన్సు ఉన్న దుకాణాల నుంచే కొనాలని, వాటి మీద స్పష్టమైన లేబుల్స్, రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచించారు.

## 11 సంవత్సరాల కేంద్రంలో
### మోడీ విజయాలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 4. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దేవునిపల్లి మున్నూరు కాపు సంఘ కళ్యాణ మండపంలో పట్టణ ఉపాధ్యక్షులు చిన్నోళ్ల రజనీకాంత్ రావు అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ విపుల్ జైన్ మాట్లాడుతూ. మోది ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా సాధించిన విజయాలు పట్టణంలోని 49 వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి శాసన సభ్యులు గా ఎన్నికైన నాటి నుండి అవినీతి రహిత కామారెడ్డి గా, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత్ అవినీతి రహిత భారత్ గా స్కాం లు లేని భారత్ గా ముందుకు సాగుతుందని ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ఆర్మూర్ జూన్ 6 (ప్రజాజ్యోతి) ఆలూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూర్య శ్రీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొత్తూరు గిరీష్,హర్ష హరీష్, డాక్టర్ అరుణ్,నాడీశరంమల్లయ్య, తిరుమన్ పల్లి సుభాష్, రాజేందర్, మల్లయ్య,,సింగం కిషోర్, గంజి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 06 : బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరుకున్నారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ప్రజలు శనివారం నాటి వేడుకను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.

## 50 సంవత్సరాల మోరిని కబ్జా చేసిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

- అధికారుల ముందు చెప్పేందుకు భయపడుతున్న గ్రామస్తులు
- ఆ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో వృద్ధి చెందుతున్న దోమలు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామలో 50 సంవత్సరాలుగా ఉన్న మోరి స్థలాన్ని బిజెపి, కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసినట్లు బాధితుడు జనగామ గ్రామానికి చెందిన డాకూరి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఇంటి నెంబర్ 4 - 73 గల ఇంటి నుండి వృధా నీరు వర్షపు నీరు వెళ్లడానికి మోరీ కోసం గజం వెడల్పు, 65 గజాల పొడవుతో కొనుగోలు చేసిన స్థలాన్ని బిజెపి గ్రామ దాకూరి అమ్రేష్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజులు కబ్జా చేసి, ఇట్టి స్థలం కి ఇంక్వైరీ కి వచ్చిన ప్రభుత్వ అధికారుల ముందు ఇతరులు మాట్లాడకుండా అన్ని తానే అంటూ పాత రాజు మాట్లాడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ బిజెపి గ్రామ అధ్యక్షుడైన డాకూరి అమ్రేష్ కుటుంబ సభ్యులతో మోహన్ కుటుంబ సభ్యుల పై దాడి చేసినట్లు బాధితుడు మోహన్ పేర్కొంటున్నారు. ఈ స్థలాన్ని అమ్మినట్లుగా స్థల యజమాని కుమారుడైన మద్దూరి కిష్టారెడ్డి చెబుతున్నప్పటికీ అతని పేరు మీద లేని స్థలాన్ని అతను ఎలా అమ్ముతాడని తిరకాసు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. 35 సంవత్సరాల క్రితం ఏ గ్రామంలోనైనా కొద్ది స్థలాన్ని కొంటె సాదా బైనామాల ద్వారానే కొనుగోలు అమ్మకాలు జరిగేవనీ, నేటికీ గ్రామాలలో పురాతన ఇండ్లు గ్రామపంచాయతీ ఆన్లైన్ రికార్డులో లేవు, సాధారపై నామాలపై కొనుగోలు చేసిన చాలా ఓపెన్ స్థలాలు ఇండ్లు ఉన్నాయనీ, వాటిని ఎవరు ఆక్రమించాలి అని బాధితుడు పేర్కొంటున్నాడు. నేను నా మోరి గురించి ఫిర్యాదు చేస్తే ఊరు మొత్తంలో మోరీలు ఉన్నాయని ఈ మోరి కిలోమీటర్ వరకు ఉందని జనగామ గ్రామ మాజీ సర్పంచ్, ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు చెబుతూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కబ్జా చేసిన వారిని పక్కన ఉంచుకొని విచారణ చేస్తే అతని ముందు గ్రామస్తులు నిజాన్ని చెప్పకపోవడంతో అదే నిజమని బిబిపేట ఎంపీ ఓ, నమ్మి తన ఇంటిలో నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్న అధికారులు పట్టించుకోక తనకు తన కుటుంబ సభ్యులకు ఎక్కడ డెంగ్యూ, మలేరియా తోందోనని భయాందోళనలకు గురి అవుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నాను అన్నారు.

## బడిబాట కార్యక్రమం






రామారెడ్డి జూన్ 06 (ప్రజాజ్యోతి) బడి బాటలో భాగంగా శుక్రవారం గిద్ద గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, మాణిక్యం, భూమయ్య, శ్రీన, ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం మోహన్, రామస్వామి,శశి కుమార్, సి ఆర్ పి మహమూద్, నవీన్ అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి
### ఎల్లారెడ్డి డిఎస్పి, శ్రీనివాసరావు



కామారెడ్డి ఫోటోగ్రఫీ జూన్ 6 (ప్రజా జ్యోతి) రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకొని, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పండుగను విజయవంతంగా నిర్వహించేందుకు మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో ఎస్సై ఎల్లారెడ్డి మరియు సీఐ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



ఏర్గట్ల జూన్ 06(ప్రజాజ్యోతి) మండల కేంద్ర%శీ%లో ముఖ్యమంత్రి సహాయనిధి 34000 /- రూపాయల చెక్కును మేరుగు లత కు ఇంటికి వెళ్లి అందచేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ చెక్కును మంజూరు ఇప్పించిన బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్, ముస్కు మోహన్ రెడ్డి, మురళి గౌడ్ బద్దం లింగారెడ్డి, ఆశాలు, గొల్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయాలను నిర్మించాలి

- రాజ్యాధికారంలో మన వాటా సాధించాలి..! - నీలం మధు ముదిరాజ్



కామారెడ్డి ప్రతినిధి జూన్ 06 (ప్రజాజ్యోతి) రాజకీయ ప్రజ్ఞాశాలి, చిన్నతనంలోని రాజకీయాలను వడ బోసి అనతి కాలంలోనే రాష్ట్రస్థాయికి ఎదిగిన ముదిరాజ్ ముద్దుబిడ్డ నీల మధు, పెద్దమ్మ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. చౌటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో నిర్మించి ప్రతిష్టించిన శ్రీ దుర్గమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్, వంటిమామిడి గ్రామంలోని కాశ బోయిన బ్రదర్స్ నివాసంలో ఎన్.ఎం.ఆర్ అభిమానులతో మాట్లాడుతూ,జాతి ఐక్యతకు ముదిరాజుల కులదేవత శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయాలను నిర్మించుకోవడం వల్ల జాతి ఐక్యత బలంగా ఉంటుందని, అంతేకాకుండా, రాజ్యాధికారంలో మన వాటా పొందే దిశగా మన ఆలోచనలు,మన నిర్మాణం ,మన పోరాటం ఉ ఒడాలని,ఇదినిరంతరము జరిగే ప్రక్రియ అని , అలసిపోకుండా సైనికుల్లాగా ప్రతి ఒక్క ముదిరాజ్ ముద్దుబిడ్డ లక్ష్యం నెర వేరే వరకు పోరాడాలని అన్నారు. ముదిరాజుల చిరకాల వాంఛ, ఏ గ్రూప్ సాధనలో రాజ్యాధికార దిశలో నిరంతరం జరిగే ముదిరాజుల పోరాటంలో,బహుజన రాజ్యాధికారం పోరాటంలో తన వంతు భాగస్వామ్యం ఉంటుందని , ఈ పోరాటంలో ఈ లక్ష్యసాధనలో ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ భాగస్వాములు అయినప్పుడే లక్ష్యం సిద్ధిస్తుందని,లక్ష్యసాధన కొరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాల్సిన బాధ్యత ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం ఆర్ రాష్ట్ర నాయకులు సుంకర బోయిన మహేష్, ముదిరాజ్ ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తల్లారి బిక్షపతి, ముదిరాజ్ , మేకల కనకయ్య ముదిరాజ్ , ఎన్ఎంఆర్ సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ కాశ బోయిన శేఖర్ ముదిరాజ్, బోయిని రాజు ముదిరాజ్ శ్రీను ముదిరాజ్ , సుధాకర్ ముదిరాజ్,నార బోయిన శ్రీనివాస్ ముదిరాజ్,ములుగు మండల అధ్యక్షులు జోగని రవి ముదిరాజ్, జగదేవ్పూర్ మండల అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్,బాలకిషన్ ముదిరాజ్,లింగ భాస్కర్ ముదిరాజ్,ఏఎంసి డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్, రంజిత్ ముదిరాజ్, దొంతర బోయిన రామకృష్ణ ముదిరాజ్,కాశబోయిన స్వామి ముదిరాజ్, కాశబోయిన నవీన్ ముదిరాజ్ , అజ్జు బాబా, గుంటుకు మహేష్ ముదిరాజ్ ,లస్కర్ ఆంజనేయులు ముదిరాజ్, శెట్టి బాల నరసింహులు ముదిరాజ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సహకారం

- మహిళా మోర్చా ఆధ్వర్యంలో అవగాహన సమావేశం



రాజంపేట జూన్ 6 (ప్రజా జ్యోతి) భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల పరిపాలనలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలకు వివరించేందుకు, 'వికసిత్ భారత్ %-% సహకారం తో సంకల్పం' అనే పేరుతో శు క్రవారం రాజంపేట మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, మాట్లాడుతూ, "గత 11 ఏళ్లలో మోదీ గారి నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాలలోనూ ప్రగతిని సాధించింది. ఈ అభివృద్ధి ప్రయాణాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలి. ఇంటింటికి, గడపగడపకు మోదీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు తీసుకుపోయే దిశగా పనిచేస్తున్నాం," అని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు ప్రజాహిత పథకాలను వివరించారు. వచ్చే రోజుల్లో మోదీ ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ గంగారెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సంధ్య బాలరాజు, మండల్ వికసిత్ భారత్ ఇంచార్జ్ పిట్ల శీను, బీజేవైఎం మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయి రెడ్డి, రమేష్ రావు, దగ్గి నరేష్, బల్ల కిషోర్, గిరిధర్ రావు సహా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూముల లెక్క పక్క భూభారతి కొత్త చట్టం

- భూభారతి సదస్సులో పాల్గొన్న వినయ్



ఆర్మూర్ జూన్ 6 (ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండలం సుర్భిర్యాల్ గ్రామంలో భూభారతి చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, పేర్కొన్నారు. సుర్భిర్యాల్ గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. భూములు ఉండి పట్టాలు లేకపోవడం, కౌలతలకు భూములు లేక ఏళ్లుగా రైతులు నానా అవ స్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సదస్సులో చాలా మంది సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డిప్యూటీ ఎమ్మార్వో సుజాత,మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్,మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్,నాయకులు గిరి,నవీన్ రెడ్డి,లవన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడమే బడిబాట లక్ష్యం

**-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**
**-పంచాయతీ సెక్రెటరీ బలరాం రెడ్డి**

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) జూన్ 6
ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుండి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ బడిబాట యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులు, డిజిటల్ విద్య,గ్రామంలో గల ప్రతి ఇంటిని సర్వే చేస్తూ ప్రతి ఇంటినీ సందర్శించి బడిఈడు పిల్లలను గుర్తించాలని, బడి లో చేర్చుకోవడం మరియు ప్రైవేట్ పాఠశాల కు వెళ్తున్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలో చేర్పించడం అని ఆయన అన్నారు. శుక్రవారం ప్రారంభమైన గ్రామ సభ లో మా పాఠశాలలో గల వసతులు, పాఠశాలలో ఉన్న విద్యార్థులు మరియు ప్రభుత్వ స్కూళ్ల పనితీరు గురించి ఈ సమావేశాల్లో ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం పదవ తరగతి మండల టాపర్ గా నిలిచిన భావనను గ్రామస్తులు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్ రావు,నర్సింహారెడ్డి, అర్చన, నవనీత, అమూల్య,పద్మజ, చార్లెస్,వెంకట్ రెడ్డి, రేణుక దేవి, రాధికప్రియదర్శిని, వాణిశ్రీ, రాము మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

మెదక్ (ప్రజాజ్యోతి )జూన్ 06:
2025-26 విద్యా సంవత్సర మునకు గాను గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పాఠశాల (బి ఏ ఎస్ ) లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి నీలిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాల ప్రవేశాలపై గిరిజన అభివృద్ధి అధికారి శ్రీమతి నీలిమ మాట్లాడుతూ 26 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు టెస్టు అవైలబుల్ పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవాలని , జిల్లాలో మొత్తం 49 ఖాళీలు ఉండగా అందులో 3వ తరగతిలో (25) సీట్లు, 5వ తరగతిలో (12) సీట్లు మరియు 8 వ తరగతిలో (12 )సీట్లు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మెదక్ జిల్లాకు చెందినవారు అయి ఉండాలని, బాలికలకు 33% సీట్లు రిజెర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించ బడును. కావున ప్రవేశం కొరకు అన్ని గిరిజన తెగలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు సేయింట్ జోసెఫ్ హైస్కూల్ సంగారెడ్డి, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం సిద్దిపేట పాఠశాల లలో ప్రవేశం కల్పిస్తామని వివరించారు. ఇట్టి దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ కలక్టర్ కాంప్లెక్స్, మెదక్ రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17 నందు ఈ నెల 09వ తేది నుండి పొందగలరని, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.లక్షా 50 వేలు మరియు పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,లక్షల లోపు ఉండాలని, దీనితో పాటు మీ సేవా నుండి పొందిన కులము, మున్సిపల్ లేదా తహసీల్దార్ లచే దృవీకరించబడిన పుట్టిన తేది దృవీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, గత సంవత్సరం పూర్తి చేసిన తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు మరియు 2



పాస్పోటు సైజు ఫోటోలు తప్పనిసరిగా జతపర్చవలెనని గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో తేది: 17 -06-2025 సాయంత్రం 5-00 గంటల లోపు అందజేయాలని, అదే విధంగా తేది: 20-06-2025 రోజున ఉదయం 11-00 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయం, మెదక్ నందు లాటరీ పద్దతిన డ్రా తీసి విద్యార్థుల ఎంపిక నిర్వహించబడునని, ఎంపిక అయిన విద్యార్థుల జాబితా (సెలక్షన్ లిస్టు) తేది: 21-06-2025 రోజున జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, మెదక్ నందు ప్రకటించబడునని, ఎంపిక అయిన విద్యార్థులకు మొదటి దఫా తేది : 24-06-2025 మరియు రెండో దఫా తేది: 27-06-2025 తేదిలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఇట్టి అవకాశాన్ని జిల్లా లోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సూచించారు.

## అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) జూన్ 6
పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెల్దుర్తి గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం, వెల్దుర్తి గ్రామానికి చెందిన జువ్వ మధు ( 62) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, మానసిక వేదనతో జీవితం పై విరక్తి చెంది గురువారం రోజు గుర్తు తెలియని విషం తాగి వాంతులు చేసుకున్నాడని, చికిస్త నిమిత్తం గాంధీ ఆసుపత్రి తరలించగ చికిస్తా పొందుతూ శుక్రవారం రోజు మృతి చెందాడని మృతుని బావమరిది జువ్వ జగన్ వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ప్రజా సంక్షేమ ధ్యేయంగా కృషి చేస్తున్నాం

**450 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

**మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు**

మెదక్ (ప్రజాజ్యోతి )06 జూన్ :
ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనవని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం హవేలి ఘనపూర్ మండల్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 450 మంజూరి పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా హవేలీ ఖాన్ పూర్ మండలం ముఖ్య నాయకులకు మహిళా సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
గత పాలకులు పదేళ్ల కాలంలో కనీసం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని ఈరోజు మన మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ మండలానికి వెళ్లి ఏ గ్రామం పోయినా చూసిన గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తాయని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజక వర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు .
గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉండేదని



అన్ని పాఠశాలల్లో కూడా ఈరోజు బాత్రూంలు నిర్మించి ఉపయోగాలు తీసుకురా వడం జరిగింద న్నారు. ఏడుపాయల టెంపుల్ కి గత ప్రభుత్వం 100 కోట్లు ఇస్తాము 200 కోట్లు ఇస్తామని మాటలతో సరిపెట్టుకున్నదని
మేము గెలిచిన14 నెలల కాలంలో ఏడుపాయల టెంపుల్ బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి దర్శన భాగ్యం కల్పించామన్నారు.
విద్యా ,వైద్యం ప్రధాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు ,
ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎంపీడీవో ,డీఈ యాదగిరి
ఇతర ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు

# శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో

**వనపర్తి జిల్లాలో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణి**

**అన్ని జిల్లాలకు పంపిస్తున్నాం: రామకోటి రామరాజు**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపు మేరకు శుక్రవారం నాడు వనపర్తి జిల్లాలో భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి గారు ప్రారంభించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు పిలుపు మేరకు మా వనపర్తి జిల్లా నలు మూలల నుండి వేలాది భక్తులం గోటి తలంబ్రాలు ఓలిచి భద్రాచల కల్యాణనికి అందించామన్నారు. మళ్ళీ వారందరికీ తిరిగి కళ్యాన తలంబ్రాలు అందించాలని గజ్వేల్ నుండి రామకోటి రామరాజు గారు మాకు తలంబ్రాలు అందించగా ఈరోజు పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తలంబ్రాలు అందుకున్న భక్తులు మాట్లాడుతూ ఎన్ని జన్మల పుణ్యమో ఈ రామయ్య తలంబ్రాలు పొందడం అని ఆనందాన్ని వ్యక్త పరిచ్చారు.

# జర్నలిస్టు రహమాన్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**

చేర్యాల జూన్ 6(ప్రజాజ్యోతి): జనంసాక్షి పత్రికా ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసు నమోదు చేయయడం అప్రజాస్వామికమని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే ఒక పత్రిక ఎడిటర్ గా ప్రజా సమస్యలను పత్రికలో కవరేజీ చేస్తే సీనియర్ జర్నలిస్టు రెహమాన్ ను ఏ2 గా చేర్చి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఘటనకు ఎలాంటి సంబంధం లేని రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.



# పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం లో**

మెదక్ (ప్రజాజ్యోతి) 06 జూన్ :
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం చేగుంట మండల కేంద్రంలో సుభాష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, ఎంఈఓ, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని గ్రామ ప్రజలకు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు, సూచనలు వింటం వినడం జరిగిందని మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని మరియు దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామ న్నారు.. కలెక్టర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం నిర్వహించడానికి సహకరించాలని మరియు ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో బడిబాట ర్యాలీలో కలెక్టర్ పాల్గొని బడిబాట గ్రామసభ విజయవంతానికి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు,ప్రజలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలి

**- చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడు**
**-పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు**
**25వేల ఆర్టీఏ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చా**

జగదేవపూర్ జూన్ 6:(ప్రజాజ్యోతి) ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలని కేంద్ర సమాచార మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 ఏళ్ల వేడుక సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలోని కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గార్డెన్స్ లో "జర్నలిస్టులు-విలువలు-పౌర సమాజం పాత్ర" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ% ఏకే-47 తుపాకి కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని తెలిపారు. చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడైతే%ఔ% పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు అని అన్నారు. సమాచార కమిషనర్ గా 25 వేల ప్రశ్నలకు జవాబులు ఇచ్చానని, జర్నలిస్టుగా ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశానని గుర్తు చేశారు. తెలంగాణ కోసం 75 ఏళ్ల పోరాటం ఫలించడంలో తన పాత్ర కూడా ఉందని, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్-3ని కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేసింది తానేనని చెప్పారు. తెలంగాణ సిద్ధించిన పేట సిద్దిపేట అని, 70 సంవత్సరాల నుంచి పోరాటం చేసిన ఘనత ప్రజలదేనన్నారు. దేశంలో సమాజం ముఖ్యం%ఔ% దేశంలో సమాజం ఉందా..? అని ప్రశ్నించారు. ఫస్ట్ ఎస్టేట్, రెండవ ఎస్టేట్ ను కలిపి మూడో ఎస్టేట్ ద్వారా ప్రపంచాన్ని నడుపుతున్నారని విమర్శించారు. 4వ ఎస్టేట్ పునాదులు కదులుతున్న సందర్భంలో ఐదవ స్థభం అయిన సమాజం నాలుగవ స్థంబం అయిన జర్నలిజాన్ని నిలబెట్టాలని అన్నారు. డబ్బుతో గెలిచే ఎన్నికలు ఉన్నప్పుడు ఏ ఎస్టేట్ ఉండదని, ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రియల్ ఎస్టేట్ చేస్తున్నాయన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో లక్షల కోట్ల రూపాయల విరాళాలు తీసుకోవడానికి వీలు లేదని, సుప్రీం కోర్టు విరాళాల సేకరణను తప్పుబట్టిందన్నారు. ఉద్యమం నుంచే పౌర సమాజం వచ్చిందని, పౌరసమాజం నుంచే హక్కుల సాధన జరుగుతోందన్నారు.
అనేక మంది అభాగ్యులకు అండగా గజ్వేల్ ప్రెస్ క్లబ్: -విరాహత్
గజ్వేల్ ప్రెస్ క్లబ్ అనేక మంది అభాగ్యులకు అండగా నిలిచిందని, 25 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఎందరో గొంతులేని ప్రజలకు గొంతుకగా నిలిచిందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్ అలీ అన్నారు. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు ఆదరిస్తారని, ఈ నిజం జగదేవపూర్ సదస్సుతో నిరూపితమైందన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ విలువలతో కుడింది కాబట్టే 25యేండ్ల వేడుకలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. జర్నలిజం వృత్తి పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారో చర్చ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతుల ఆత్మహత్యల ఘోషను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి గజ్వేల్ ప్రెస్ క్లబ్ అవిశ్రాతంగా కృషి చేసిందన్నారు. అనేక అంశాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ నిలుస్తుందన్నారు. 37 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంత విలేఖరిగా పనిచేసిన తాను టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదగడం వెనక గజ్వేల్ ప్రెస్ క్లబ్ అందించిన ఉద్యమ స్పూర్తియేనని విరాహత్ స్పష్టం చేశారు. మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పొత్తూరి వెంకటేశ్వర్ రావు చెప్పిన విధంగా గతంలో జర్నలిజమనే తులసి వనంలో అక్కడక్కడా గంజాయి మొక్కలు ఉంటే, ప్రస్తుతం గంజాయి వనంలో తులసి మొక్కలను వెతకాల్సి వస్తుందన్నారు. నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు తమ సంఘం అండగా ఉంటుందని, దోపిడి కోసం మాత్రమే జర్నలిజం వృత్తిలోకి ప్రవేశిస్తున్న శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని విరాహత్ స్పదతం చేశారు. సోషల్ మీడియా వద్దనే హక్కుఎవరికీ లేదని, అది భావప్రకటన స్వేచ్ఛకు వేదిక



అని ఆయన అన్నారు. ప్రధాన మీడియా తన భాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తిస్తే సోషల్ మీడియాకు పెద్దగా పట్టింపు ఉండది కాదన్నారు. అయితే వికృత చేష్టలతో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే హక్కు సోషల్ మీడియాకు లేదన్నారు. మీడియా, సమాజం, మానవత్వం తెలియని వ్యక్తులు సమాజంలో అలజడి సృష్టిస్తున్నారని, నిజమైన జర్నలిస్టులను సమాజం కాపాడుకోవాలని ఆయన కోరారు. సమాజంలో జరుగుతున్న పెడ దోరణులను గుర్తించి అణచివేయడానికే గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఈ సదస్సులు నిర్వహిస్తోందని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు గుర్తించి కాపాడుకోవాలని కోరారు.
జగదేవపూర్ లో భారీ ర్యాలీ...
గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఇరవై ఏళ్ల సందర్భంగా జగదేవపూర్ లో జర్నలిజం.. విలువలు..పౌర సమాజం పాత్ర పై నిర్వహించే సదస్సుకు ముందు జగదేవపూర్ లో జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, యూత్ సభ్యులు , అధికారులు కలిసి ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌరస్తా నుండి గొల్లపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కళాకరుల బృందం జర్నలిస్టుల పై ఆటపాట నిర్వహించారు. ర్యాలీలో టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహాత్ అలీ, కార్యదర్శి అరుణ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో టియూడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు రంగాచారి, కార్యదర్శి అరుణ్, గజ్వేల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సురేందర్, సభ్యులు మధుసూదన్ రెడ్డి, విజయరావు, ఎల్లం, కిరణ్, నర్సింలు, ప్రవీణ్, కృష్ణ, యాదగిరి, మునీర్, బాల్ నర్సయ్య, పరమేశ్వర్, పరశురామ్, బలరాం, శ్రీకాంత్, బాలకృష్ణ రెడ్డి, కృష్ణ, డిప్యూటీ తహశీల్దారు రఘువీరారెడ్డి, ఎంపిడిఓ రాంరెడ్డి, ఎంఈఓ మాధవరెడ్డి, ఎపిఓ కిరణ్, పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపిపి బాలేషం గౌడ్, మాజీ కొండపోచమ్మ చైర్మన్ లు ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య అరుణ, రైతు అవార్డు గ్రహీత పులిరాజు, మాజీ ప్రజాప్రతినిధులు భానుప్రకాష్ రావు, నరేష్, దర్గయ్య, కవిత, భానుప్రకాష్ రావు, భూమయ్య, మల్లేశం, మహేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్, బాలకిషన్, యాదగిరి, వివిధ శాఖల అధికారులు భవానీ, రజిత, దీపాంజలి, రాజశేఖర్, సత్యప్రకాష్, ఉపాధ్యాయ సంఘాల నేతలు శంకర్, వెంకట్రామిరెడ్డి, సత్తయ్య, సైదయ్య, కుల సంఘాల నాయకులు రాగుల రాజు, ఎల్లేష్, సిపిఐ రాష్ట్ర నాయకుడు దయానంద్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కృష్ణమూర్తి, కనకయ్య, గణేష్, శ్రీనివాస్, గణేష్, బిఎస్ ఆర్ కే ఎస్ జిల్లా అధ్యక్షుడు బిక్షపతి, కార్యదర్శిలు, పిల్డ్ అసిస్టెంట్ లు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి స్వయం ఉపాధిని కుటుంబానికి అండగా నిలవాలి

– మోమిన్ పేట సీఐ, జి వెంకట



**మోమిన్ పేట్ జూన్ 6 (ప్రజాజ్యోతి) :** సమాజంలో నేటి యువత స్వయం ఉపాధిని ఎంచుకొని కుటుంబానికి అండగా నిలవాలని మోమిన్ పేట, సిఐ, జి.వెంకట్ అన్నారు. శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్ర ంలోని కొత్త బస్టాండ్‌లో, ఎస్ఎస్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత ఇటీవల కాలంలో, ఆన్లైన్ బెట్టింగులకు, మరియు చెడు వ్యసనాలకు పాల్పడి, ఆర్థికంగా నష్టపోయి కుటుంబానికి భారంగా మారి, మానసికంగా, కృంగిపోయి, సమాజంలో చులకన అవుతున్నారనిఅన్నారు. మారుతున్న కాలానికి అనునుగుణంగా కొత్త కొత్త వ్యాపార ఆలోచనతో, యువత ముందుకు వచ్చి తమ కాళ్ళ మీద తాము నిలబడి ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే,, కుటుంబం, సమాజం గర్వపడుతుందన్నారు. మండల కేంద్రంలో ఎస్ ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చి న, యజమాని, షఫీని, అతని సోదరుడు ఖలీల్ ను,సీఐ అభినందించారు. ఈ కార్యక్రమం లో పండ్ల వ్యాపారి, మక్సుద్, ఖాలేద్, పలువురు చిరు వ్యాపారులు, పాల్గొన్నారు.

## 14వ వార్డు కాలనీ వాసుల సేవలో మాజీ కౌన్సిలర్ తాహేర్ అలీ




**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో మిషన్ భగీరథ నీళ్లు సరఫరాకు ఆటంకం ఏర్పడింది. కాలనీలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అనుసంధానమైన బోరు మోటర్ బుధవారం కాలిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ సమీనా మీర్ తాహెర్ అలీ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కు మిషన్ భగీరథ నీటి సరఫరా మోటారు కాలిపోవడం వలన నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య వెంటనే మున్సిపల్ సిబ్బందిని పంపి శుక్రవారం బోరు మరమ్మత్తు చేసి మోటారును బిగించారు. మాజీ కౌన్సిలర్ మీర్ తాహర్ అలీ దగ్గరుండి మోటరును మరమ్మత్తు చేయించి తిరిగి నీటి సరఫరా ప్రారంభమయ్యే విధంగా ఏర్పాటు చేశారు. అనంతరం మీర్ తాహేర్ అలీ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా మోటారు కాలిపోవడంతో మున్సిపల్ కమిషనర్ కి సమాచారం ఇచ్చి తొందరగా మరమ్మత్తు అయ్యో విధంగా చేయడం జరిగిందని దీనికి మున్సిపల్ కమీషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ నీటి సమస్య ఏర్పడినప్పుడు తాహేర్ అలీ ముందుండి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారని, పదవి లేకున్నా ఎల్లప్పుడు అందుబాటులో వుండి సహాయ సహకారాలు అందిస్తారని కాలనీవాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, చాంద్ బాయ్, అంజద్, ఇబ్రహీం భయ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

భూభారతి అవగాహన సదస్సు ను పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్



**బషీరాబాద్ జూన్ 06 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలో గోట్టిగ ఖుర్ధు, గంగ్వార్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రోజు నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సును క్షేత్ర స్థాయిలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను, రికార్డ్స్ పరిశీలించారు. ఈ సందర్భంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ మీ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఉన్న రోజు దరఖాస్తులు పెట్టుకోవాలని అన్నారు. సదస్సులో అధికారులకు మీ సమస్యను క్లుప్తంగా తెలపండి. భూ సమస్య కలిగి ఉన్న రైతులు ఎవరో అద్యైర పడుద్దని నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తశీల్దార్ షాహిదా బేగం, ఉప తాసిల్దార్ రుక్సానా బేగం, ఆర్ ఐ సుధా, శివ చరణ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శిలు రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విట్టల్ రెడ్డి



**బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన కంసాన్ పల్లి భీమ్ రెడ్డి కుమారుని వివాహం శుక్రవారం రోజు తాండూర్ లో వీరశైవ కళ్యాణ మండపంలో జరగగా ఈ కార్యక్రమం కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన బిర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విటల్ రెడ్డి ఈ కార్యక్రమంలో బషీరాబాద్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి ,మునిందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్



**బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలోని రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన నిరుపేదరాలు బసమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించింది. అంత్యక్రియల నిమిత్తం కోసం తాండూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్ సహకారంతో బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, తాండూర్ బాలాజీ ఆసుపత్రి అధినేత డాక్టర్ సంపత్ కుమార్ మానవత్వంతో మూడు వేల రూపాయలను అంత్యక్రియల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# భూ సమస్యలపై రైతులకు అపోహాలు తొలగాలి

– సదస్సులోనే భూ సమస్య పరిష్కరించాలి
– జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**తాండూర్ జూన్ 06 ప్రజా జ్యోతి :** రైతుల భూ సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం రోజు తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుల కలిసిన అదనపు కలెక్టర్ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇదివరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా అనే దానిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇచ్చిన అర్జీలపై వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో కూడ వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ కోసం హెల్ప్‌డెస్కులు, రిజిస్టర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులను పొందుపర్చాలని సూచించారు. స్థానిక తహశీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన అన్ని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జూన్ 20 వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు పూర్తి స్థాయిలో నిర్వహించనున్నామని చెప్పారు. భూ సమస్యలున్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలన్నారు. భూ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తు దారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు సూచనలు చేశారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ తారా సింగ్ ,రెవిన్యూ సిబంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభం

**పరిగి, జూన్ 06 (ప్రజాజ్యోతి) :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈ నెల 6 నుండి 19 జూన్ వరకు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఏం గోపాల్ తెలిపారు. పరిగి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులచే ఎస్ఎంసి చైర్మన్లు, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల పెద్దల, పురపాలక సంఘంలోని పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్లు ఆ గ్రామ పాఠశాలల ఆదర్శ పాఠశాలల చైర్మన్లు మరియు ఎస్ఎంసి మెంబర్స్, అంగన్వాడి టీచర్లు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండల తహసిల్దార్ సిబ్బంది, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది మునిసిపల్ శాఖ సిబ్బంది తో బడిబాట కార్యక్రమం గురించి వివరించారు. ఈ బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గురించి ప్రాథమిక పాఠశాలలైన సుల్తాన్పూర్, ప్రాథమిక పాఠశాల రూమ్ ఖాన్ పెట్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో మండల విద్యాధికారి ఏం గోపాల్ పాల్గొన్నారు. కార్యక్రమాలలో మాట్లాడుతూ బడిడు పిల్లలు



గ్రామాలలో ఎవరైతే ఉన్నారో అటువంటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేసే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిని ప్రోత్సాహపరుస్తూ ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాల గురించి తెలుపుతూ అందరిని ఈ విధంగా ప్రధానోపాధ్యాయులు శుక్రవారం సమావేశంలో వారందరితో మాట్లాడటం జరిగింది ఇంకా ఎవరైనా వారికి తెలిసిన బడిరయకి చేర్చే పిల్లల ఎవరైనా ఉన్నా కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయాలని ప్రధానోపాధ్యాయులందరూ వారందరికీ చెప్పడం జరిగింది. విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో బాగా పెరిగే విధంగా చూడాలని చెప్పడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలో ఏదైతే బోధిస్తున్నారో అంతకన్నా మంచి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని వారి బోధనతో ఎంతోమంది మంచి రెసిడెన్షియల్, నవోదయ ఇంకా మంచి ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదిస్తూ ముందుకు వెళ్తున్నారని వారందరికీ తెలియజేశారు. పరిగి మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి ఎం గోపాల్ పరిగి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల బడిబాట కార్యక్రమాలు జడ్పీహెచ్ఎస్ నెం.1, పరిగి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి పట్టణం పాఠశాలలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల అభివృద్ధి కార్యాలయ ఇబ్బంది, మున్సిపల్ శాఖ సిబ్బంది, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ బుగ్గ జ్ఞాన లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

**బషీరాబాద్ జూన్ 06 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలోని మర్పల్లి గ్రామంలో శుక్రవారం రోజు శ్రీ బుగ్గ జ్ఞాన లిం గేశ్వర స్వామి దేవాల యంలో లింగ ప్రతిష్టాపన మరియు శ్రీ చెన్నకేశవ స్వామి యంత్ర స్థాపన పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,ఈ సందర్భంలో ఆలయ కమిటీ వారు ఘనంగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని శాలువా పూలమాలతో సన్మానిం చారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,ఏఎంసీ డైరెక్టర్ వాల్మీకి నరేష్, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, అడ్వకేట్ మనోహర్ రావు, మాజీ ఎంపీటీసీ రాజు, రిటైర్డ్ టీచర్ నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ బసంత్, కాంగ్రెస్ యువ



నాయకుడు శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శిలల్ని శిల్పాలుగా మర్చేదే విద్యా!

– మనిషిని భగవంతునిగా, భాగ్యవంతునిగా చేసేదే విద్యా,
– ప్రభుత్వ బడి – అమ్మఒడి,
– ప్రభుత్వ బడులు ఉండగా ఇతర బడి ఎందుకు దండగా,
– బడిబాట కార్యక్రమంలో నాగసముందర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలా ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్




**ధారూర్ జూన్ 06(ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా మండల పరిధిలోని నాగసముం దర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులురమేష్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్, అశోక్ కుమార్, మాట్లాడుతూ......శీలల్ని శిల్పాలుగా మార్చేదే విద్య అని మనిషిని భగవంతునిగా భాగ్యవంతునిగా తీర్చిదిద్దేదే విద్య అని ప్రభుత్వ బడి అమ్మ ఒడి ప్రభుత్వ బడులు ఉండగా ఇతర బడులు ఎందుకనిఅన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు.ఉచిత రెండు జతల యూనిఫామ్స్.పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనం. నైపుణ్యం.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు లచే విద్యా బోధన అందించడం జరుగుతుందని చదవడం. రాయడం. ఆంగ్లం, గణితంపై ప్రత్యేక శ్రద్ధ ఆకర్షనీయమైన తరగతి గదులు ఉన్నాయని ఒత్తిడి లేని విద్య ఆటపాటలతో విద్యాబోధన కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు కోసం ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు.ఆడుకోవడానికి ఆట వస్తువులు ఆటల కోసం సమయం కేటాయించి ప్రైవేటుకు దీటుగా విద్య బోధన అందించడం జరుగుతుందని ఆరోగ్య శిబిరాల ద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షల నిర్వహణ చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలలకు పంపించాలని ఫీజులు లేవు.డొనేషన్లు లేవు.ఉచిత అడ్మిషన్లు పాఠశాలలో ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు యాదమ్మ, ఉపాధ్యాయులు కే.అరుణ, జి,అరుణ, ఏం.సరిత, బి.శాంతమ్మ, బి.యాదమ్మ, విశ్వేశ్వర్, వెంకటగిరి, వజీర్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణయ్య, మల్లయ్య, శ్రీ ప్రియ, తుల్జా భవాని, శ్రీనివాస్, ఆశా వర్కర్లు లావణ్య, లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ, హెచ్ఐవి రోగులకు రేషన్ పంపిణీ

– మంచి ఆహారం తీసుకుంటే రోగాలు మాయం – డిఎంహెచ్ వో డాక్టర్ వెంకట్ రమణ




**తాండూర్ జూన్ 06ప్రజా జ్యోతి :** అనారోగ్యం పారిన పడిన రోగులు నిత్యం మంచి ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని సూచించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో శుక్రవారం రోజు ప్రైవేట్ ప్రాక్టీషనర్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచిత న్యూట్రిషన్ కిడ్స్ ను (రేషన్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వైద్య విధాన పరిషత్ డిఎంహెచ్ వో డాక్టర్ వెంకట్ రమణ పలువురు టీబీ,హెచ్ఐవి భారీన పడిన రోగులకు న్యూట్రిషన్ కిడ్స్ అందజేశారు.అనంతరం అయన మాట్లాడుతూ టీబీ, హెచ్ఐవి వ్యాధులు సంబవించిన రోగులు నిత్యం మంచి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. శరీరంలో ఇమ్యూనిటీ పవర్(రోగ నిరోధక శక్తి) ని పెంపొందించడంలో న్యూట్రిషన్ ఆహారం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం,హెచ్‌వో, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్ర యాదవ్, ఎ ఓ అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్ కుమార్, ఇమినైజేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ సామీ ఉల్లా, వైద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ వన్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన మాచర్ల విష్ణు



**కూకట్ పల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల ప్రగతి నగర్ వన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవి ముగిసినందున శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు శుక్రవారం అధ్యక్ష పదవికి మాచర్ల విష్ణు శాంతి ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో నామినేషన్ బుట్ట దాఖలు చేశారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ ప్రగతి నగర్ వన్ లోగల ప్రతి గల్లి గల్లి లో ఉన్న సమస్యలు తెలుసునని, అధ్యక్షునిగా తనను గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రగతి నగర్ వన్ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి కూకట్ పల్లి డివిజన్ లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు వెంకటేష్, రఘు గౌడ్, శ్రీనివాస్, శంకర్ రావు,అనిత,మధు, త్రిమూర్తులు, నాగేందర్, బ్రహ్మం, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో లోని ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, జూన్ 06, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి



నెలలో తనిఖీలు చేయనున్నారు దానిలో భాగంగా 2025 జూన్ 06 శుక్రవారం రోజున ఈవీఎం గోడౌన్ ను సందర్శించి తనిఖీలు చేశారు కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జేష్ఠ మాస నిర్జల ఏకాదశి సందర్భంగా శ్రీ సూర్య దేవాలయం లో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల, జూన్ 05, ప్రజాజ్యోతి:

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో మహిళ భక్తులచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో జేష్ఠ మాసం ఏకాదశి పరవదినం 2025



జూన్ 06 పదవ శుక్రవారం జ్యేష్ఠ శుక్ల ఏకాదశి/ నిర్జల ఏకాదశి, గాయత్రి అమ్మ వారి పుట్టిన రోజు పురస్కరించుకొని అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు.

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, జయశ్రీ, సంధ్య, అన్నపూర్ణ, భవాని, 'తదితరులు పాల్గొన్నారు.

## .చొప్పదండి లో ఘనంగా బడిబాట

చొప్పదండి, జూన్ 6 ( ప్రజా జ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు) విద్యార్థుల ఆధ్వర్యంలో చొప్పదండి లో బడిబాట ఘనంగా నిర్వహించామని పాఠశాలప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల లో ఏర్పాటుచేసిన గ్రామ సభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మన పాఠశాలలో విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేల ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి



అధ్యక్షురాలు అనూజ, పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీధర్ రెడ్డి, యు జలపతి, ఎండి జలీల్, ఈ సత్యనారాయణ. ఎండి షరీఫ్,టి వీరేందర్,కే కృష్ణ, కే చంద్రశేఖర్ కే వేణుమాధవ్, ఎం పద్మా, జి పుష్పలత,కే శారద బి సుధారాణి కే సమత ఎస్ శారద కే లక్ష్మి సంతోషమ్మ, చొప్పదండి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాదేవి, ఎంసుధేష్ణ ఏ సునీత, సిఆర్పిలు బి. శ్రీనివాస్, ఎన్.అశోక్, భవిత సెంటర్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు**

**ఒత్తిడి లేని విద్య ఒక ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే సాధ్యం**

**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**సకల సౌకర్యాలు కలిగిన పాఠశాలలు అంటే ప్రభుత్వ పాఠశాలలె**

జగిత్యాల రూరల్, జూన్06, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలోని రూరల్ గ్రామం జాభితపూర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ,ప్రాథమిక పాఠశాలల నందు రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు 2025 జూన్ 06 శుక్రవారం రోజున జాబితా పూర్ లో గ్రామంలో గ్రామ సభ జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పోషకులు హాజరయ్యారు తర్వాత బడిబాటకార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరపత్రాల ఆవిష్కరణ చేశారు గురువారం రోజున ప్రకటించిన ఎన్ ఏం ఏం ఎస్ స్కాలర్షిప్ సుహాన ఎన్నిక కావడం ఆనందం వ్యక్తం చేశారు విద్యార్థిని సుహానకు వారి పోషకులకు శుభాకాంక్షలు తెలియ చేశారు గ్రామ సభ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శేష చలపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య లభిస్తుంది అలాగే పిల్లలకు పౌష్టిక ఆహారం, ఉచిత పుస్తకాలు,పిల్లలకు ఉచిత దుస్తులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు ఇవి అన్ని మన పిల్లలకు విధముగా బోధించడం జరుగుతుంది స్ట్రెస్ లేకుండా విద్య బోధన చేస్తున్నాము అని తెలిపారు ఈ




అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే పిల్లల్ని చదివించాలని కోరారు ప్రైవేట్ పాటశాలల్లో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ బట్టి పట్టిస్తూ చదివిస్తున్నారు కానీ ప్రభుత్వ పాటశాలల్లో పిల్లలకు అర్థం అయ్యే కార్యక్రమంలోప్రధానోపాధ్యాలు శేషచలపతి, శ్రీనివాస్ ఆత్మచరన్, రవి, అమరేశ్వరి, రాజసాగర్, శ్రీనివాస్, గణేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

జగిత్యాలరూరల్,జూన్ 06, ప్రజాజ్యోతి:

మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు మహిళలను కోటశ్వరులుగా తీర్చి సందర్భంగా అలీవ్ మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్టు అధికారిణి పద్మావతి అన్నపూర్ణ మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల ఐకేపీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దెందుకు ఏఎల్ఈఏపి కవలు, నైపుణ్యభివృద్ధి శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు., ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరి, ఎపిడి చరణ్ దాస్, జిల్లా డిపియం లు భారతి, మల్లేశం,



దిద్దే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆయా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ తెలిపారు.

జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో జగిత్యాల మరియు చొప్పదండి నియోజకవర్గాలకు చెందిన మహిళా స్వయం సహాయక సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు., ఈ (అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్పెన్యూర్ ఆఫ్ ఇండియా) ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలెటరేటింగ్ ఎం ఎస్ ఎంఇ పెర్ఫార్మన్స్ ) లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సహకారంతో 1 రోజు గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి ఔత్సహిక మహిళలకు పదిహేను రోజులు పరిశ్రమల నిర్వహణ, మార్కెటింగ్ నిర్వహణ తదితర అంశాలను,మెళు జిల్లా ఎపియం కె.చక్రవర్తి, మండల ఎపియం వి. గంగాధర్, ప్రాజెక్టు కొ ఆర్డినేటర్ ఎస్. అనిల్, కౌన్సిలర్ జీ. ప్రణీత, డి. యం.జీ లు దాస్, సంతోష్, సీ. సీ. లు పి. గంగారం, బి. రవీందర్, బి. మరియా, జీ. శ్రీనివాస్, పి. సాగర్, జగిత్యాల రూరల్, అర్బన్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల మండలాలకు చెందిన ఆయా యూనిట్ మహిళా సంఘాల సభ్యులు, వి.ఓ. లు తదితరులు హాజరయ్యారు..

# పేదల కలలను సహకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం.

వీణవంక జూన్ 6:(ప్రజాజ్యోతి)

వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భగవాన్ రెడ్డి అందజేశారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పేదల కలలను సహకారం చేస్తూ పేద ప్రజలకు ఇండ్లను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేదల పక్షాన ఉ ంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజా ప్రభుత్వం అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలిసే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఏ ఒక్కనాడు,ఒక రేషన్ కార్డు గాని ఇల్లు ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నిజం



లేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసిన దాఖలు లేవని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తానని మాట ఇచ్చిన విధంగానే చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య,గాజుల సమ్మయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమే..

- **రైతును రాజుగా చేసే దిశగా గత సర్కార్ కృషి..**
- **ఆయిల్ ఫాం పంటలతో రైతుల కు ఆర్థికాభివృద్ధి..**
- **మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**

ముత్తారం జూన్ ,06 ( ప్రజా జ్యోతి)

మండలంలోని రైతులు ఆయిల్ ఫామ్ గత 3 సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ చెట్లను నాటగా ఇప్పుడు ఆ చెట్లు కాతకు వస్తున్నాయి రైతుల గుండెల్లో సంబరాలు మొదలవుతున్న వేళ ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు నాంసాని సమ్మయ్య మొదటిసారిగా కాయలు కాశి కాపు కటింగ్ మొదలు కావడంతో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేతుల మీదుగా కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడారు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమేనని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల ఆదుకొని సాయం చేసిందని అన్నారు మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గత బీఆర్ఎస్ సర్కార్లో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడి ఆయన చేతిలో మీదుగా కట్ చేసి రైతు సమ్మయ్యకు అందించారు. తెలంగాణలో మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా నీళ్లు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెట్టుబడి సాయం అందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులు ఒకే పంటకు పరిమితమై పంటలు దిగుబడి రాక తెలంగాణ ఏర్పడక ముందు రైతులు చాలా ఇబ్బంది పడే సమయంలో తెలంగాణ ప్రభుత్వము ఏర్పడ్డాక ఉ ద్యానవన శాస్త్రవేత్తలతో ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు ఏ విధంగా మేలు కలిగే ఆలోచన చేయాలో కేసీఆర్ చేసి గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆయిల్ ఫామ్ పంటలపై మేలు కలిగే ఆలోచనలు చేసిన మహా గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. అడవిశ్రీరాంపూర్కు చెందిన నాంసాని సమ్మయ్య ముందుకు వచ్చి ఆయిల్ ఫాం పంట సాగు చేశారని, మూడేళ్ల తర్వాత పంట



చేతికి వచ్చిందన్నారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని తెలిపారు కెసిఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో ఇప్పుడు రైతులకు అర్థం అవుతుందన్నారు. తెలంగాణలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు నీళ్లు అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి, మాజీ పి ఎస్ సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, రమణారెడ్డి పటేల్ ఓదెలు, గట్టు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ దాసరి రవీందర్ దామోదర్, లింగారావు రైతులు పాల్గొన్నారు..

## మొరపెల్లి గ్రామంలో దేవత విగ్రహాలు పున ప్రతిష్ట కార్యక్రమం

జగిత్యాల రూరల్, జూన్ 06, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా లోని రూరల్ మండలం మొరపెల్లి గ్రామంలో శుక్రవారం రోజున శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ శివలింగ నందీశ్వర గణపతి సహిత నవగ్రహ దేవత పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ . ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్



మహిపాల్ రెడ్డి, విగ్రహ దాతలు కమలాకర్ రావు దంపతులు గంగా రావు దంపతులు పవన్ రావు దంపతులు రాజేష్ రావు దంపతులు గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృగశిర ఆయుర్వేద ఔషధం పంపిణీ

- **08-06-2025 ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు ప్రారంభం**
- **పరిసర ప్రాంత ప్రజలు వినియోగించు కోవాలని సూచన**

జగిత్యాల, జూన్ 06,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సంధర్భంగా ప్రతి సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధని గత 15 సంవత్సరం లుగా పంపిణీ చేస్తున్నారు ఈ





సందర్భంగా ఈనెల 8వ తారీకు ఆదివారంనాడు మిరుగు మందును పంపిణీ చేస్తున్నారు ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్థమా, ఇసినోఫైలియా మొదలైన అలర్జీ సంభందించిన వ్యాదులను నయం చేస్తూ మరియు రోగ నిరోధంగా ఉపయోగం కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వహకులు తెలియజేసారు., ఈ అవకాశాని వినియోగించుకోవాలని ఆలయ ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, ధర్మ కర్త భారతాల రాజసాగర్ తదితరులు

## మత్స్యకారులను ఆదుకోవాలని

### తాసిల్దార్ కు వినతి పత్రం

వీణవంక జూన్ 6: (ప్రజాజ్యోతి)

వీణవంక పెద్ద చెరువు తూము పనులను చేయాలని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మత్స్యకారులు అనంతరం మాట్లాడుతూ వీణవంక పెద్ద చెరువుపై సుమారుగా 300 మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నారు.గత రెండు సంవత్సరాలుగా చెరువు యొక్క తూము చెడిపోయి నీరు వృధాగా పోవడం వలన చేపలు చనిపోతున్నాయని తాసిల్దార్ ను విన్నవించుకున్నారు.దీని వలన మత్స్యకారుల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుంది. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తూము మరమ్మత్తులు చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో వీణవంక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు మోటం వెంకటేష్, సెక్రెటరీ



రాయిశెట్టి కుమారస్వామి,డైరెక్టర్ చుక్కల రవీందర్,సభ్యులు రాయిశెట్టి వెంకటేష్,గట్టు రామయ్య, రాయిశెట్టి రమేష్,చొప్పరి సునీల్,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ లో బడిబాట గ్రామసభ

చొప్పదండి, జూన్ 6 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామపంచాయితీలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాద్యాయుడు శ్రీధర్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట గ్రామసభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంబించిందన్నారు. అందుకుగాను బడిబాట గ్రామసభను మొదలుకొని ఈ నెల 19వ తేదీ వరకు పలు కార్యక్రమాలు ఉ ంటాయని అన్నారు. సర్కారీ స్కూళ్ళపై విశ్వాసం పెంచేలా,



విద్యాప్రమాణాలను వివరిస్తూ నూతన ప్రవేశాలను పెంచేలా అందరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉ పాద్యాయిని,ఉపాద్యాయులు, గ్రామ కార్యదర్శి మాచెర్ల విజయ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వి వో లు కవిత,మంగ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీ దేవి, నెరుమట్ల మోహన్, కార్యలయ సిబ్బంది లంక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి

## బక్రీద్ పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్తు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక బక్రీద్ పండుగ పర్వదినాలను కులమతాలకు అతీతంగా సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. మున్సిపల్, వెటర్నరీ,విధ్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక ప్రార్ధన కార్యక్రమాల సమయాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఇప్పటికే ప్రధాన కూడళ్ళలో పోలీస్ పికెట్లు, పోలీసుల పర్యవేక్షణ, నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశామని,

అదేవిధంగా మసీదు, దేవాలయం,చర్చి ల వద్ద సీసీ కెమెరాలు పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువులు అక్రమ రవాణా



నివారించడానికి, చట్ట విరుద్ధ చర్యల కట్టడికి ప్రత్యేక చెక్ పోస్ట్ పాయింట్స్ లు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరపరాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఎవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకోరావద్దని, చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు వుంటాయని అన్నారు.మత సామరస్యానికి భంగం కలిగించే దురుద్దేశంతో విచక్షణ మరచి జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలేవరూ నమ్మవద్దని అన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, తదితర సామజిక మాద్యమాల పోస్టులను పర్యవేక్షించేందుకు పోలీస్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఐటి టెక్నికల్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే..జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100ను, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఇప్పటికే పలుమార్లు పోలీస్ స్టేషన్ల వారిగా హిందు, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులతో కలిసి శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి హింసకు తావులేకుండా పోలీసు అధికారులు తీసుకునే చర్యలకు పూర్తి సహాయ సహకారం అందిస్తారని అకాంక్షించారు.ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# 23 వ డివిజన్ ను సందర్శించిన

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజననాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గురువారం ప్రజలే ముఖ్యమని ప్రజల సమస్యలే నా సమస్యలని అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తుమ్మల యుగంధర్ 23 వ డివిజన్ ను సందర్శించి డివిజన్ లో ఉన్నటువంటి సమస్యల ను ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను,



ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో ఉన్న సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లో ఉన్న ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు హామీ ఇచ్చిన వెంటనే సంతోషంతో ఆనందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె . ఖాదర్ బాబా , మొహమ్మద్ అశ్రీఫ్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ మహమూద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపటం నర్సింహా రావు , దొడ్డా రామారావు , జి వి వి ఎల్ . నర్సింహారావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్ , కామా అశోక్, ఎస్.కె . ఖాదర్ బాబా , ఎస్ డి . మెహరాజ్ , జ్యోతి శేఖర్ , దాసరి శివ , జానీ , అదేవిధంగా ముస్తఫా నగర్ మజీద్ కమిటీ సభ్యులు రెహమాన్ , ఇషాక్ , మునీర్ డివిజన్ ప్రజలు కృష్ణారావు , సుబ్బారావు , హకీమ్ తదితరులు ఉన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భక్తి భావం, త్యాగం, సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ



పార్లమెంట్ సభ్యులు, నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ, సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం, సమానత్వం, దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సమాజంలో శాంతి, సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# మిస్టులో ముగిసిన సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ట్రైనింగ్ ప్రోగ్రాం.

సత్తుపల్లి జూన్6(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న 2,3,4 సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు



విజయవాడ వారి ఆధ్వర్యంలో మే26 నుండి జూన్ 6 వరకు 11 రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ శుక్రవారం తో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నిర్మాణ ప్రక్రియ, బిల్డింగ్ విశ్లేషణ విభాగంలో ఆధునిక టెక్నాలజీ, సాఫ్ట్వేర్ ద్వారా నమూనాలు గీచే విధానాన్ని నేర్పించారని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో విద్యార్థుల ప్రతిభ గుర్తించి, అత్యంత ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ముగ్గురికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, క్యాంటర్ క్యాడ్ మేనేజర్ నాగు, సివిల్ విభాగాధిపతి డాక్టర్ సాయి ఇంద్రసేనారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి ఆర్థిక సాయం

ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి : మండలంలోని 21 పిట్ కు చెందిన బియ్యని రమేష్ భార్య లావణ్యకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో శుక్రవారం 21 ఫీట్ సిపిఐ నాయకులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం వారి కుటుంబసభ్యులకు అందజేశారు. బాధితురాలు వైద్య చికిత్సకు సహకరించిన ప్రతి ఒక్కరికి 21 ఫీట్ శాఖ సిపిఐ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొప్పిశెట్టి సత్యనారాయణ, గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, శ్రీను, భాస్కర్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# పొడి దుక్కిలో విత్తనాలు నాటొద్దు

## పురుగులు ఆశించే ప్రమాదం అధికం - ఏడిఏ శోభన్ బాబు

టేకులపల్లి,జూన్05,ప్రజాజ్యోతి :

రైతులు తొందరపడి విత్తనాలు నాటొద్దని ఏడిఏ శోభన్ బాబు రైతులకు సూచించారు. వర్షాకాలం సాగుకు సన్నద్ధమౌతున్న రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఏ డి ఏ రైతులకు చెబుతున్నారు. సుమారు 60 మి.మీ నుంచి 70మి.మీ వర్షం పడినప్పుడు మాత్రమే భూమి చల్లబడుతుంది.అప్పటి వరకు రైతులు పొడి దుక్కిలో విత్తనాలు నాటరాదు. సమీప గ్రామాల్లో కురిసిందనే అపోహతో రైతులు ఒకరిని చూసి మరొకరు విత్తనాలు నాటడం సరికాదని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. విత్తనాలు నాటిన తర్వాత 4నుంచి 5రోజుల్లో వర్షం పడకపోతే భూమిలో ఉన్న విత్తనాలను మట్టిపురుగులు, పెంకు పురుగులు తింటాయి. దాంతో విత్తనాలు మొలకెత్తవు. రైతులు దుక్కుల్లో జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల విత్తనాలు



మొలకెత్తడంలో సమస్యలు తలెత్తుతాయి. సుమారు 30సెంటీమీటర్ల లోతు వరకు నేలను దుక్కి చేసుకోవాలి కానీ విత్తనాన్ని మాత్రం సుమారు 5నుంచి 10సెంటీ మీటర్ల లోతు వరకు మాత్రమే విత్తుకోవాలి. దుక్కిలో సరిపడా తేమశాతం ఉంటేనే విత్తనాలు నాటుకోవడం ఉత్తమం. పత్తి రైతులు అధిక సాంద్రత విధానంలో పంట సాగు చేస్తే అధిక దిగుబడి లభిస్తుంది. విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. కాగా విత్తనం నాటుకునేందుకు సరిపడా వర్షం కురిసేంతవరకు రైతులు విత్తనాలు నాటకూడదని ఎడిఏ శోభన్ బాబు తెలిపారు. భూమిలో ఉన్న ఉష్ణోగ్రత తగ్గి తేమ శాతం పెరగాలని,లేదంటే నాటిన విత్తనాలను పురుగులు ఆశించే అవకాశం ఉంటుందన్నారు. 9వ మైల్ తండాలో షాప్ లో ఏ డి ఏ శోభన్ బాబు రిజిస్టర్, ఇన్వాయిస్, పర్మిషన్ కాపీ చెక్ చేశారు. పిఏసిఎస్ సొసైటీ, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ విధానాన్ని పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో అన్నపూర్ణ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోడు గ్రామంలో బడిబాట కార్యక్రమం

టేకులపల్లి, జూన్05, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండలం బోడు గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అజ్మీర జగన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం గల ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని తల్లిదండ్రులకు తెలిపారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంతో పాటు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, దుస్తులు, ఉచిత పుస్తకాలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందని వారికి తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు పంపి



ఆర్థికంగా నష్టపోకూడదని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు. ఫీజు రూపంలో ప్రవేట్ పాఠశాలల్లో చెల్లించే నగదును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో పిల్లల పై చదువులకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరిబాబు, లక్ష్మణ్,కిషోర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులపై కేసులు పెట్టడం బెదిరింపు చర్యలకు పాల్పడడం సరికాదు

## - తెలంగాణ కాంగ్రెస్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్

భద్రాచలం టౌన్, జూన్ 6, ప్రజాజ్యోతి : పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం ఆలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న వివిధ అంశాలపై మీడియాలో ప్రచురించిన మీడియా మిత్రులపై ఆలయ అధికారులు కేసులు పెట్టడం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ అన్నారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం రామాలయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే నేపథ్యంలో కొంతమంది మీడియా ప్రతినిధులు వార్తలు ప్రచురించితే ఆలయ



అధికారులు కక్షగట్టి కేసులు పెట్టడం సరికాదని, తప్పు జరిగిందంటే దానిని సరిదిద్దుకొని మరోసారి ఆ తప్పు జరగకుండా చూసుకోవాలని కేసులు పెట్టడం వల్ల మీడియా నోరు నొక్కలేరని ఆయన మండిపడ్డారు. శ్రీ సీతారామచంద్రరస్వామి నవమి వేడుకల లో తలంబ్రాల కొనుగోలు,పంపిణీ విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని మీడియాలో వస్తే దానిపై కక్షగట్టి మత రాజకీయాలకువాడుకోవడం మంచి పద్ధతి కాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనానికి వస్తే ఒక రకమైనటువంటి పద్ధతులు పాటిస్తున్నారని,అదే మతతత్వం బిజెపి నాయకులు వస్తే అ క్కున చేర్చుకొనే విధంగా తమ విధులు నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. తక్షణమే కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా విద్వేషాలను రెచ్చగొట్టకుండా తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం కార్యశాల ప్రారంభం

భద్రాచలం టౌన్, జూన్ 6, ప్రజాజ్యోతి : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాల సంకల్పబద్ధ పాలనను పురస్కరించుకుని సంకల్పంతో సాకరం అనే నినాదంతో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ గార్డెన్, భద్రాచలంలో ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11 ఏళ్ల మోదీ పాలన మన దేశాన్ని పూర్తిగా మార్చేసిందని, ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన నాయకుడు, దేశ ప్రజల ఆశీర్వాదంతో ప్రపంచమే గుర్తించే నాయకుడిగా ఎదగడం ఎంతో ప్రేరణ కలిగించే విషయం అని, మోదీ పాలనలో వందే భారత్ ట్రెయిన్లు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, కాశ్మీర్ నుండి 370 అధికరణ రద్దు, అంతర్యుద్ధాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చిన ఆపరేషన్ గంగా, ఆపరేషన్ కవచం వంటి చర్యలు, ఇవన్నీ దేశ గౌరవాన్ని పెంచాయి అని అన్నారు.ఇప్పుడు భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని, గ్లోబల్ వేదికలపై భారత్ గొంతెత్తుతోంది. జి 20 సదస్సు న్యూఢిల్లీలో జరగడం వల్ల దేశ ప్రతిష్ట పెరిగిందని అన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం చూపిన సాహసం దేశంలోని ప్రతి పౌరుడిలో గర్వభావనను నింపింది. ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం మోదీ ధైర్యవంతమైన నిర్ణయాల ఫలితం అన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్ కొత్త ఒరవడిని ప్రదర్శించింది అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఈ నెలాఖరు వరకు పార్టీపరంగా చేయవలసిన కార్యక్రమాలను కార్యాశాలలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతలచెర్వు శ్రీనివాసరావు,




జల్లారపు శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, భద్రాచలం మాజీ డివిజన్ కన్వీనర్ త్రినాథ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్షులు, మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి... ఎమ్మెల్యే రాగమయి.

## బడిబాటలో పాల్గొన్న ఎమ్మెల్యే.

సత్తుపల్లి జూన్ 6((ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి ఈనెల 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రుద్రాక్ష పల్లి, కొమ్ముగూడెం, బంగ్లా బజార్,బడిబాట ర్యాలీ నిర్వహించారు.



అనంతరం ఆమె మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, మధ్యాహ్న భోజనం,ఉచితంగా దుస్తులు,క్వాలిఫైడ్ టీచర్స్, పాఠ్యపుస్తకాలు తోటి మంచి చదువు నేర్పిస్తున్నదని, గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు ఆడుకునేందుకు విశాలమైన ప్రాంగణం అన్ని సౌకర్యాలు ఉంటున్నాయి కాబట్టి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. రిజల్ట్స్ కూడా ప్రభుత్వ పాఠశాలలో వందకు వంద శాతం వస్తున్నాయని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు నవీన్, సత్యవతి,సంధ్యారాణి, సృజన, వినీత, కుమారి, నరసింహారావు, శ్రీనివాసరావు,మౌనిక, మధుసూదన్ రాజు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకుభూమి పూజలు.

నెలకొండపల్లి, జూన్ 6 ప్రజా జ్యోతి :

తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నేలకొండపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది అందులో భాగంగా మొదటి విడతలో ఇస్లావత్ చందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇల్లు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి %శ్రీ1 శ్రీ2 శ్రీ%3 మంత్రి ఆదేశాలతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు, మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో, మంగాపురం తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, భూక్య సీత నాయక్, గోబ్రియా నాయక్, మామిడి వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, చిన్న నాయక్, తేజావత్ కోటేశ్వరరావు,హౌసింగ్ ఏఈ, గ్రామ సెక్రెటరీ, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా అమ్మ పేరుతో ఓ మొక్క

సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూన్6 (ప్రజా జ్యోతి): ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు "అమ్మపేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఐదవ వార్డు లోని సంజీవయ్యనగర్ వికర్స్ సెక్షన్ పార్కులో బిజెపి కార్యకర్తలు, నాయకులతో కలిసి కంటోన్మెంట్ బోర్డు మాజీ. ఉపాధ్యక్షుడు జన్యావుల రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరం కంకణ బద్ధమై ముందుకు సాగాలని సూచించారు, అలాగే ప్రతీ ఒక్కరు 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు, అలాగే పర్యావరణాన్ని రక్షిస్తేనే మానవ జాతి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్, ప్రశాంత్, వీరవర్ధన్, విజయ్, సంతోష్, శశికాంత్, శంకర్, నరేందర్, భూమన్న, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

### స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ పేట జిల్లాలో ప్రారంభమైన బడి బాట కార్యక్రమం.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్06: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు చక్కటి వసతి సౌకర్యాలు ఉన్నాయని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని కోస్గి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.





ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య చక్కటి వసతులు అల్పాహారం పోషకాహారం అందించడమే కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత నోటు పుస్తకాలు, యూనిఫామ్స్ ఇస్తారన్నారు. పదవ తరగతిలో వెనకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి మెరుగైన ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం అన్ని పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు, తరగతి గదుల్లో అత్యాధునికమైన డిజిటల్ బోర్డుల ద్వారా బోధించడం జరుగుతుందని, ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా వెనకబడ్డ విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఎక్సెల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ బోధన తదితర అధునాతన బోధనా కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, యువజన సంఘాలు, ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించుటకు ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కోస్గి బహర్ పేట్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులక్ లాంచనంగా ప్రవేశాలు నమోదు చేశారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు.

కాగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 470 పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభమైనట్లు జిల్లా విద్యా శాఖ కార్యాలయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఎంఈఓ శంకర్ నాయక్, తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీధర్, సీఎంఓ రాజేంద్రకుమార్, మధ్యాహ్న భోజన జిల్లా సమన్వయకర్త యాదయ్య శెట్టి, మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డిపిఎం సదానందం, మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్

పరకాల. జూన్ 06, ప్రజా జ్యోతి. పురపాలక శాఖ, తెలంగాణ ప్రభుత్వంచే రూపొందించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ప్రాంతాలలో నివాసయోగ్యమైన స్థిర మరియు పర్యావరణ అనుకూల నగరాలుగా తీర్చిదిద్దుట కొరకు రూపొందించిన ప్రతిరోజు ఒక చర్య బిఒక మార్పు నినాదంతో శుక్రవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు, మహిళ




స్వయం సహాయక బృందాలకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిత్యం పట్టణాన్ని పరిశుభ్రంగా కాపాడే పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని చేరువచేసే స్వయం సహాయక బృందాలకు వైద్య పరీక్షల నిమిత్తం హెల్త్ కేర్ నిర్వహించడం జరిగిందని క్యాంపు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యుల సలహాలతో పాటు మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య, వైద్య బృందం, మహిళా కార్మికులు, స్వయం సహాయక బృందాలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలి

### - తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు

### - గ్రామాలలో ఉత్సాహంగా కొనసాగుతున్న రైతు ముంగిట శాస్త్రవేత్తలు ప్రోగ్రాం

చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి): రైతులు మార్కెట్లో ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు సూచించారు. శుక్రవారం చేవెళ్ల పరిధిలోని ఖానాపూర్ రైతు వేదిక, ఇబ్రహీంపల్లిలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకులు రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రమీల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ్య, డాక్టర్ కవిత కిరణ్, స్నేహలత, పాల్గొని వారు మాట్లాడుతూ... రైతులు ఆదాయాన్నిచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వల్ల సాగు ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రసాయనాలు తగ్గించుకోవడం వల్ల నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవడం, పంట మార్పిడి చేయడం ద్వారా పంటలకి వచ్చే చీడపీడలు నివారించవచ్చన్నారు. రైతులు పంట సాగు ప్రారంభం నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలన్నారు. వ్యవసాయ అధికారి శంకర్ లాల్ జీవన ఎరువులు ఒక ప్రాముఖ్యతను వివరించారు. ఏఈఓ ప్రతిభ రైతు నమోదు గురించి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య నకిలీ విత్తనాల పట్ల రైతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ప్రధాన ఉపాధ్యాయులు పిహెచ్డి విద్యార్థులు రాజేష్ గిరిబాబు రైతులు మల్లారెడ్డి సామా అంజిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా 108 శత ఘటభిషేకం

### అంగరంగ వైభవంగా శ్రీ శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వరా స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు

### వేలాది మంది భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

నేరేడ్ మెట్, జూన్ 06 (ప్రజా జ్యోతి): అత్యంత వైభవోపేతంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి



దేవాలయంలో గత నాలుగు రోజులుగా తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల ముగింపు రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. తృతీయ వార్షికోత్సవ వేడుకలు శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానాచార్యులు ఊ. వే. ప్రధరూరి మురళీధరా చార్యులు, ప్రధాన అర్చకులు ఊ. వే. శ్రీహరా చార్యులు చేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు వేదమంత్రాలు, ప్రత్యేక పూజలతో ఉత్సవ వేడుకలు భక్తులను మహిమరపించేలా నిర్వహించారు..మొదటి రోజు విశ్వక్సెన ఆరాధన, వాసుదేవ పుణ్య హవాచనం అంకురార్పణ, గరుడ ఆదివాసము, తీర్థ ప్రసాద లతో ఉత్సవ వేడుకలు మొదలయ్యాయి. రెండవ రోజు అఖండ దీపారాధన,యాగ శాల ప్రవేశం, ద్వార తోరణం, చతుష్టానార్చన, మూర్తి కుంభ ఆరాధన, అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హవనం, సకల కార్యసిద్ధి కొరకు విశ్వక్సేన, తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు మొదలయ్యాయి. నిత్యం వేలాది మంది భక్తులు దేవుని తీర్థప్రసాదాలు అందుకుని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీదేవి భూదేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం 6 గంటల నుంచి నిత్య సేవా కాలం, ద్వారా తోరణ ధ్వజ కుంభ ఆరాధన, మూల మంత్ర హవనం, ఆదిత్య హృదయ హవనం, భక్తుల ఆయురారోగ్యాలు బాగుండేందుకు మన్యుసూక్త హవనం, యాగశాల బలిహరణం, మహా పూర్ణాహుతి, 108 కలషాలతో స్వామివారికి శత ఘటాభిషేకం



లతో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వేడుకలు ముగిసాయని ఆలయ కమిటీ పేర్కొన్నది. గత నాలుగు రోజులుగా నిత్యం అన్నదానం,ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. నిత్యం హోమాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది.దాదాపు పదివేల మంది భక్తులు స్వామివారిని గత నాలుగు రోజుల నుంచి దర్శించుకున్నారు. శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం తృతీయ ఉత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ గుబ్బ మహేష్, అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, ప్రధాన కార్యదర్శి యం సాని శ్రీనివాస్, ప్రాజెక్టు చైర్మన్ గుంత సాంబమూర్తి, కోశాధికారి అత్తిలి ప్రవీణ్, వైస్ చైర్మన్ తుమ్మనపల్లి జగదీశ్వర్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారు. నిత్యం కళ్యాణ వెంకటేశ్వర స్వామి వేద పండితులతో పూజలు అందుకుంటూ స్థానిక ప్రజలకు ఆశీస్సులు అందిస్తూ సైనిక్పురి వినోబా నగర్ లో ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిత్యం భక్తులతో కిటకిట లాడుతుంది.

## బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి..


అంతర్రాష్ట్ర జలవిధానాలకు, జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టు ఉందని ఆక్షేపించారు. ఈ ప్రాజెక్టను తెలంగాణ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని మరోమారు స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరం తెలుపుతూ కేంద్రమంత్రులు సీఆర్పాటిల్, నిర్మలా సీతారామన్కు లేఖలు రాశామని చెప్పారు.ఏపీ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని.. వస్తే అన్ని నిబంధనలు పరిశీలిస్తామని పాటిల్ చెప్పారు. చట్టం ప్రకారం ముందుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఉల్లంఘనలను



పూర్తిగా లేఖల్లో వివరించాం. చట్టవిరుద్ధంగా ఏపీకి కేంద్రం సహకరిస్తుందని అనుకోవట్లేదు. తెలంగాణకు అన్యాయం జరిగితే.. ఎంత వర-కై-నా పోరాడుతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం.. వెనక్కి తగ్గేదేలే. కేంద్రమంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ కేంద్రాన్ని ఒప్పించాలి. కృష్ణాలో అన్యాయం జరుగుతుంటే పదేళ్లు భారాస సహకరించింది. ఉమ్మడి ఏపీలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 724 టీ-ఎంసీలు ఏపీకి వెళితే భారాస హయాంలో 1,254 టీ-ఎంసీలు తరలించారు. కాళేశ్వరానికి వృథా ఖర్చు చేయకుంటే కృష్ణా ప్రాజెక్టులు అన్నీ పూర్తయ్యేవి. తుమ్మిడిహట్టి దగ్గర కాకుండా.. మేడిగడ్డ వద్ద కట్టడం వల్ల రూ.68వేల కోట్లు- కాళేశ్వరం ప్రాజెక్టుకు అదనపు ఖర్చు అయింది. ఏపీకి 512 టీ-ఎంసీలు, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని సంతకం చేసింది భారాస ప్రభుత్వం కాదా? కృష్ణా నీళ్లలో అప్పుడు మోసం చేసి ఇప్పుడు భారాస నేతలు నాటకాలు ఆడుతున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.

## జీ7 సదస్సుకు భారత్కు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..




ఆహ్వానించారు. ఈ విషయాన్ని మోదీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. కార్నేతో ఫోన్లో మాట్లాడటం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జి7 సదస్సు జరుగనుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఆయన్ను అభినందించినట్లు ప్రధాని మోడీ తెలిపారు. భారత్, కెనడా శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలన్న మోదీ.. పరస్పర ఆసక్తులను గౌరవించుకుంటూ పని చేస్తామన్నారు. మార్క్ కార్నేతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. 51వ జీ-7 సదస్సుకు కెనడా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటున్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్తోపాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు. ఇటీవలి వరకు ఆహ్వానం అందలేదు. అయితే హాజరు కావడం లేదని పిఎంవో తెలిపింది. తాజా ఆహ్వానంతో ప్రధాని వెళతారా లేదా అన్నది తెలియాల్సిఉంది.




# సేవాగుణంలో అగ్రగణ్యుడు

రియల్ ఎస్టేట్ రంగంలో రారాజు,సేవా దృక్పథంలో మహారాజు

బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

47వ పుట్టినరోజు సందర్భంగా థాలసీమియా రోగులకు రక్తదాన శిబిరం

నిరుద్యోగులకు ఉపాధి కల్పించే మహనీయుడు

## మార్కెటింగ్ విభాగానికి చాణక్యుడు

ఖమ్మం జిల్లా పరిధిలోని కొణిజర్ల మండలం కొండ వనమాల గ్రామంలో వెంకయ్య సీతారావమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెల తర్వాత మూడో సంతానంగా వత్సవాయి రవి జన్మించారు. ఐదవ తరగతి వరకు స్వగ్రామంలో చదివి ఆ తర్వాత సాంఘిక సంక్షేమ పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీని పూర్తి చేశారు. చిన్నతనం నుండే తన యొక్క వ్యాపార సూత్రాలను స్వయంగా ఎదుగుట గురించి ఆలోచిస్తూ భార్య రేణుక తో వివాహం అనంతరం స్థిరాస్థి రంగంలో ఉన్నత విలువైన మెలకువలతో 2013లో కుమార్తె లోహిత జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ఎంచుకొని బాలాజీ రియల్ ఎస్టేట్స్ సంస్థ ను స్థాపించి ఇంతింతై వటుడింతై లాగా అతి తక్కువ రేట్లతోనే వినియోగదారులు ఆశించిన స్థాయిలోనే సొంత ఇంటి కలకు కానీ, స్థిరాస్తి పెట్టుబడులకు గాని అనువైన రేట్లతో అందించి ఎందరికో లక్షాధికారి అయ్యే మార్గాన్ని చూపిస్తూ నిరుద్యోగులకు కూడా మార్కెటింగ్ రంగాన్ని పరిచయం చేసి వారికి వారి కుటుంబాలకు చేయూతనిచ్చిన మహారాజ అలా ఎన్నో ఒడిదుడుకులు, ఎత్తు పల్లాలను చవి చూస్తూ ఒడిదుడుకులను చిరునవ్వుతో స్వాగతిస్తూ మంచి గుర్తింపు పొందిన సంస్థగా శ్రీ బాలాజీ ఎస్టేట్ ను అభివృద్ధి చేసిన ఘనుడు వత్సవాయి రవి. ప్రస్తుతం ఈ సంస్థలో ప్రత్యక్షంగా మూడువేల మంది పరోక్షంగా నాలుగు వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

చదువు ఉన్నా లేకపోయినా మార్కెట్ రంగంలో అనుభవం లేకపోయినా తన వద్దకు వచ్చిన వ్యక్తులకు మార్కెట్ రంగంలో ఓనమాలు నేర్పి మార్కెట్ రంగాన్ని పరిచయం చేశారు. అలా చేసిన కొందరు మార్కెటింగ్ రంగంలో లో తమ ప్రతిభను చూపిస్తూ ఉపాధిని పొందుతున్నారు. సంస్థ లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రతి నెల ఆహారపు భద్రత కిట్లు పంపిణీ చేస్తూ వారి దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. ఇదే క్రమంలో బాలాజీ ఎస్టేట్ 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం జిల్లా



చుట్టుపక్కల పరిధిలో ఉన్న కొత్తగూడెం సూర్యాపేట కోదాడ వంటి పట్టణాలలో తమ సంస్థ సేవలను విస్తరించి రియల్ ఎస్టేట్ రంగానికి ఉన్నత సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని అనుమతులు పొందిన తర్వాత మాత్రమే వినియోగదారులకు తమ సంస్థ నుంచి ఫ్లాట్ అమ్మకాలు జరిపి తక్షణమే రిజిస్ట్రేషన్ చేయడం వీరి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు పెట్టుబడి రంగంలో దీర్ఘకాల ఆదాయానికి అవసరమైన శ్రీ గంధం చెట్ల పెంపకానికి కూడా ప్రోత్సహించి వినియోగదారులను మరింత కోటీశ్వరులుగా చేయడానికి సకల ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ప్రతి వార్షికోత్సవ సందర్భంగా కూతురు లోహిత జన్మదిన వేడుకలు చేస్తూ ఎందరో పేద ప్రజలకు భోజన ఏర్పాట్లును చేసి సమస్త ప్రగతిని ప్రజల ముందు ఉంచుతున్నారు ఈ క్రమంలో 47వ పుట్టినరోజు జరుపుకుంటున్న వత్సవాయి రవి ఖమ్మంలో తలసిమియా పిల్లలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి వారి యొక్క ఆరోగ్య సంబంధిత ఖర్చులకు రెండు లక్షల రూపాయలు వితరణ గావించి వారి ముఖంలో చిరునవ్వులు చూసి మురిసిపోయారు. ఇలా



పెట్టుబడి రంగంలో రియల్ ఎస్టేట్ రంగంలో సేవలకు మరియు పేద ప్రజలకు దాతృత్వం చేయడంలో ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తన పుట్టినరోజు సందర్భంగా వత్సవాయి రవి ఆనందాన్ని వ్యక్తపరిచారు.


Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967